## సీరియల్:

### పెద్దకథ:

# కుండపెంకులు

**శ్రీ భమిడిపాటి రామగోపాలం**

"ఇదుగో, శకుంతలా! మాట!" అన్నాను

శకుంతల వచ్చిందిగాని దగ్గరగా రాలేదు "ఎందుకు?"

"ఇంకా దగ్గరగా రావాలి"

"నే రాను"

"అది కాదు చిన్న కబురు"

"అక్కణ్ణించి చెప్పరాదా యేమిటి?"

"ఉఁహుఁ"

"అయితే పోనీ చెప్పక్కర్లేదులెండి"

"అదిగో, మరి అందుకే నా కోపమొస్తుంది"

"ఒస్తే రానీండి బాబూ" అని నవ్వి వెనక్కి నడిచింది

కొస్త గంభీరంగా "పనుంది ఇలా వొస్తావా రావా?" అన్నాను

కొంచెం భయపడి "ఎందుకూ?" అని వచ్చింది

"నా సరదా అంతా పాడుజేశావు ఇవాళ మంచి ముఖ్యమైన న్యూస్ చెపదామనుకున్నాను నా కోపం తెప్పించి ఆ విషయంలో వున్న సౌకుమార్యాన్ని పాడుజేశావు ఇంక చెప్తే మోటుగా చెప్పాలి ఇప్పుడు చెప్పను ఆనక ఎప్పుడో జ్ఞాపకమొస్తుంది, అప్పుడు పిలవగానే దగ్గిర కొస్తే చెప్తాను అంతే పో"

"పోనీ చెప్పరాదా?"

"ఉఁహుఁ"

"మా అన్నయ్య ఊరికే నే అన్నాడేమిటి - పిచ్చిశ్రీ అని!"

"అంటే అన్నాడులే"

శకుంతల వెళ్ళిపోయింది

శకుంతల నాకు కాబోయే భార్య మా స్నేహం తక్కువకాలంనాటిది కాదు

నా పధ్నాలుగో యేట మా వెంకటేశ్వర్లుమామ మా పల్లెటూరొచ్చి నన్ను పట్నంలో చదివిస్తేగాని వల్లగాదన్నాడు మా నాన్న నేను పల్లెటూళ్ళో తనకి కొస్త ఆసరాగా ఉంటున్నానని ఊరుకున్నా ఆగలేగు ఆనాటినించీ నేను పట్నంలో వెంకటేశ్వర్లుమామయ్య ఇంట్లోనే ఉండడం

వెంకటేశ్వర్లు మామయ్యకి ముగ్గురే పిల్లలు పెద్దది సరస్వతి తరవాత నాగభూషణం ఆనక శకుంతల మొదట్నించీ శకుంతలని నాకిచ్చి పెళ్లిచెయ్యాలని వెంకటేశ్వర్లుమామయ్య అనుకుంటున్నాడు మా అత్త దీని కెన్నడూ అడ్డుచెప్పలేదు

అందుచేత మా చిన్నతనంలో సరస్వతీ, నాగభూషణమూ మమ్మల్ని మొగుడూ పెళ్లాలంటూ ఉడికించేవాళ్లు అవన్నీ అప్పుడు సిగ్గుగా ఉంటేనప్పటికీ ఇప్పుడెంతో మధురంగా కంటికి కనిపిస్తున్నాయి, అప్పుడప్పుడు నేను "నువ్వు కాదంటేమాత్రం మానా మేమిటి? బాలవాక్యం బ్రహ్మవాక్యం చిన్నప్పుడే మనం!" అంటూంటాను శకుంతలను శకుంతలయినా, కాదనేది పైకి మాత్రమే

తరవాత మా నాన్న పోయారు మా కుటుంబాన్ని కూడా పల్లెటూళ్లో భూములు కొన్ని శిస్తుకీ కొన్ని భాగానికీ యిచ్చేసి మేం పట్నంలో కాపరం పెట్టాం కాని నేనుమాత్రం "రోజుకి ఇరవైగంటలు వాళ్ళింట్లోనే" ఉంటాను, మా అమ్మ ఉద్దేశం ప్రకారం

మా అమ్మతో ఒకటిరెండు సార్లు మా వెంకటేశ్వర్లుమామయ్య నాతో తన కూతురు శకుంతల పెళ్లివిషయం ఎత్తినే త ముఖ్యంగా ఊరుకోవడమో లేక తరవాత చూసుకుందాంలెద్దురు అన్నగారూ అనడమో చేసేది అందుచేత నాకు హృదయాంతరాళంలో ఎక్కడో చిన్నభయం ఉంటూండేది, ఒకవేళ అమ్మ మా వివాహానికి అంగీకరించదేమో అని! ఆ భయం హృదయంలో ఒక మూలనే తన స్థానం ఏర్పరచుకొన్నా, అది ఎంతో తక్కువ పరిమాణం కలది అయినా, నన్ను కలత పెట్టేది మాత్రం చాల ఎక్కువ నవ్వుల్లో, ఏడుపుల్లో, ఎకసక్కెల్లో నేనూ శకుంతలా భార్యాభర్తలై ఒక్కచోట పెరిగాం రోజూ మాలో ప్రేమపురస్సరమైన చిరునవ్వులు నునుసిగ్గుదొంతరల్లోంచి తొంగిచూసేవి అవే గోడ అయి, మేడ అయి మాలో నమ్మకాలు కలిగించేయి, అదే నా భార్య అని నాకూ, నేనే దాని భర్తనని దానికీను అందుకనే నన్ను అది ఏమండీ అని పిలుస్తుంది అలాంటిది మా అమ్మ మా యిద్దరికి అడ్డుగా నిలిస్తే కష్టం కాదూ!

కాని ఈ భయం నాలో అట్టేకాలం నిలిచేదికాదు మా యింట్లో ఇంకా మా అందరికీ వివాహాలు కావాలి అయితే ఈ పూచీ మా నాన్న పోయినదగ్గిర్నించీ మా మామయ్యే నెత్తిన వేసుకున్నాడు అతను నాకు స్నేహితుడిలాంటివాడు నా హృదయాన్ని విప్పిచెప్తే అర్థంచేసుకోగల వ్యక్తి అతనితో చెప్పి నా వివాహాన్ని నా యిష్టప్రకారం నడిపించుకోగలనని నమ్మాను అందుచేత నాభయం కొద్దిసేపు నన్నావహించినా తరవాత తూలిపోయేది

ఉండుండి ఒకనాడు మా అమ్మ మా చెల్లెలు పెళ్లి ఊసుఎత్తగా, మెల్లగా నా పెళ్లివిషయం కూడా రాగా, మా అమ్మతో కొస్త నిష్కర్షగా నా పెళ్లిగురించి తను ఏమీ ప్రయత్నం చేయనక్కర్లేదని చెప్పాను

"అదేమిటి? అయిందా ఏమిటి అనుకున్నంత పనీ?" అంది అమ్మ కొంచెం నిర్ఘాంతపడి, కోపగిస్తున్నట్టు

"ఏమిటి?" అన్నాను నేను ఎరక్కా ఎరిగినట్టు, భయపడి

"పన్నవాసం పని! అనుకున్నానే ఏ క్లాసుపిల్లనో చూసుకుంటావని! మీ నాన్నగారే అనేవారు! ఎవర్ని చూసుకున్నావురా?"

"నువ్వనుకున్నట్టేమీ అవలేదు"

"మరి? నీ పెళ్లికి నేనేమీ ప్రయత్నించకూడదంటే ఏం మాట?"

---

దరలు ఇట్టే కొట్టుకుంటారు తన్నుకుంటారు మధ్యన మనం బుద్ధి లేక పేచీఉపడి దెబ్బలు తినడం గాని పాపం సోమోజులుగారి మాటిన్నారేట్రా . ఆయనప్రాణం పోయింది మంసికత్తే ఇలావచ్చిం"దన్నాడు ఆరిపోయినచుట్టను పారేస్తూ "నిజమేరా" అని, ప్రక్కనున్న పల్లిగాడు వున్నదుమ్ము దులిపి నడుం వాల్చాడు చల్లటి చంద్రుణ్ణిచూస్తూ

"ఏమీ లేదు నేను శకుంతలని తప్ప మరెవ్వర్నీ చేసుకోను అంతే"

"శకుంతలే గదా!" అంది అమ్మ నిర్భయంగా "అలాగేలే, ముందు లక్ష్మి పెళ్లి కానీ చెప్తాను"

లక్ష్మి మా పెద్ద చెల్లెలు వయస్సు పదిహేడు మూడేళ్లకిందట మా నాన్న మొదలు పెట్టాడు దానికి సంబంధాలు వెతకడం దొరకలేదు మామయ్యకూడా చూస్తున్నాడు ఇది ఒక సమస్యగా మా అమ్మనూ మామయ్యనూ బాధిస్తున్నది నాకు నిబ్బరమే ఈ యేడో వొచ్చే యేడో కొంచెం కష్టపడవలిసొచ్చినా దానికి పెళ్లవుతుందని కష్టమంటే డబ్బు విషయంలో.

* * * *

నాటి సాయంకాలం నేను భోజనం చేసి మా వెంకటేశ్వర్లు మామయ్య ఇంటికి వెళ్లాను, మా నాగభూషణం బావనూ శకుంతలనీ సినిమాకి రమ్మని బలవంతం చేశాను

తిరిగి వచ్చాక మరి ఇంటకి వెళదామన్న ఉద్దేశం నాకూ లేదు, వాళ్లుకూడా ఇప్పుడేం వెళ్తావు ఇక్కడే పడుకో అన్నారు పది గంటలప్పుడు వెళ్లడం కష్టం కాకపోయినా ఉద్దేశం ఉండబట్టి అక్కడే, డాబా మీద పడుకున్నాను శకుంతల ఒంటరిగా వస్తుందా, ఒక్క నిమిషంలో నాలో ఉబుకుతున్న సంతోషవార్త చెపుదామా అని ఉంది కాని ఎక్కడికక్కడే అడ్డు వచ్చింది భోజనానికి వాళ్లిద్దరూ కలిసే వెళారు నేను కాసేపు పక్కని కూచున్నాను ఆనక పోయి డాబామీద వుంటానని చెప్పి వచ్చేశాను శకుంతల ఒక్కర్తీ ముందు భోంచేసి రాకూడదా అని ఆశించాను రాలేదు వాళ్లిద్దరూ కలిసే వొచ్చారు మరి నాగభూషణం, అత్త, ఉన్నప్పుడీ సంగతి ఎలా చెప్పేది?

పొద్దున్నే మెలకువ రాలేదు వాళ్లు ముగ్గురూ లేచి వెళ్లిపోయారని చూశాను లేచి బద్ధకంగా ఒళ్లు విరుచుకుంటూంటే శకుంతల డాబా ఎక్కుతూంది

"ఓహో! అప్పుడే లేచిపోయారే! ఇంకా తెల్లవారలేదు పడుకోండి!" అంది తడిబట్ట పిట్టగోడమీద ఆరవేస్తూ

"ఇదిగో, పొద్దున్నే లేచి నీ ముహం చూశాను ఇవాళ ఏమయినా అయిందా, సగం నీకిస్తాను" అన్నాను

"ఎవరన్నా డబ్బిస్తేనో?"

"అది తప్ప! అవును గాని ఇలా రా ఒక మాటు! నిన్న నేమన్నానో జ్ఞాపకం చేసుకో!"

శకుంతల కొద్దిగా నవ్వింది "అబ్బ! ఎంత గడుసువారండీ! రమ్మనగానే వొచ్చేయ్యాలీ!" అంటూ దగ్గిరికొచ్చి "ఇదుగో-ఇంతకన్న దగ్గిరికి రాను ఏమిటి?" అంది

నటుక్కున చెయ్యి అంగుకుని "నీకో మధురమైన సంగతి చెప్పనా?" అన్నాను

"ఇగుగో - మరి చెయ్యి వొదలండి లేకపోతే అంతకంటె చేదైన సంగతి జరుగుతుంది"

"చెయ్యి వొదిత్తే రసమే లేదు నిన్న మా అమ్మని మనిద్దరి పెళ్లిసంగతీ అడిగాను మా చెల్లి పెళ్లి అయిపోగానే ఈ సంగతి చూద్దామంది"

"ఎప్పుడూ ఇదే గొడవ ఇంతేనా?" అని చెయ్యి విడిపించుకున్నది

"అయ్యేవరకూ ఆ గొడవే ఉండాలి" అని నవ్వాను

"మరి పళ్లు తోముకోడమూ కాఫీ తాగడం ఇవేవీ అక్కర్లేదన్నమాట!"

"తాగడానికి నువ్వింకొపాటిస్తే కాఫీ కాదు అమృతం కూడా అక్కర్లేదు" అన్నాను కించిత్తు సార్థకంగా నవ్వి

"అది స్తే అమ్మ కర్రుచ్చుకుంటుంది అని చరచరా వెళ్ళిపోయింది శకుంతల అటు వేపు చూస్తూ తృప్తిగా కూచున్నాను వెనకాలే వెళ్దామా అన్నంత ఉబుకు మొదట్లో పుట్టింది కాని ఇద్దరమూ ఒకరి వెనకాల మరొకరు వెళ్తే ఏదో అనుకుంటారు చూసినవాళ్లు సిగ్గుపడి ఉండిపోయాను

ఆనక లేచి కిందకి వెళ్లి కాలకృత్యాలు తీర్చుకుని కాఫీ త్రాగి మాయింటికి వెళ్లిపోయాను

* * *

"నువ్వే పాడుజేశావోయి ఆట!" అంది అత్త

"నేనేం పాడు జెయ్యలేదు శకుంతల చేతులో ఆసూ రాణీ ఉన్నాయి మరి నావి రాజూ జాకీన్నీ రెండుపట్లూ యిచ్చుకోవలిసిందె" అన్నాను.

"పిచ్చిశ్రీ గారు - అర్థంచేసుకోలేకపోయారు మీ రేది వేసినా నేను ఆసు వెయ్యదల్చుకున్నాను మా అన్నయ్య చేతి గోది తురుపుముక్కనుకున్నాను" అంది శకుంతల

"అన్నీ బాగున్నాయిగాని ఆ ముక్కేమిటి?" అంది అత్త

"ఏదీ?" అంది శకుంతల

"అతన్ని ఆలా పిలవడమేమిటీ అని!"

"పిచ్చిశ్రీ అని!" అన్నాడు నాగభూషణం నవ్వి

"సరదాకి!" అని సిగ్గులో నవ్వింది శకుంతల

"ఆఁ, సరదాకి! మనిషి విలవెంతో గుర్తించక్కర్లా? ఏదో వాడన్నాడనీ, అంటే అత నూరుకున్నాడు గదా అనీ నువ్వూ అనెయ్యాలేమిటి? - అయినా నీకు మరీ మితిమీరిపోతోందిరా అబ్బాయ్!" అంది అత్త జోరుగా

నాగభూషణం ముక్కలు కలుపుతున్నాడు

"నాది కాబోలా ఆట!" అంది అత్త ఇంతలో తలుపుతట్టి పిలిచారెవరో

టెలిగ్రాము కమల - సిక్ - ఎరైవింగ్ - ఈవినింగ్ - వెంకటేశ్వర్లు

కమల మా నాగభూషణం పెళ్ళాం పుట్టింటికి పోయింది మా వెంకటేశ్వర్లు మామ పనిమీద అటువేపు వెళ్ళుగు ఓమాటు ఆ వూరుకూడా వెళ్తానని చెప్పాడు

"అంటే?" అంది అత్త

"దానికి జబ్బుగా వుందిట సాయంకాలానికి వొచ్చేస్తున్నామని రాశారు" అన్నాడు నాగభూషణం

"ఏం జబ్బు పాపం?" అంది అత్త బెంగగా

"ఏమో ఏం జబ్బో!" అన్నాడు నాగభూషణం దిగులుగా "ఎరైవింగ్ అంటే ఆయ నొక్కరూనా లేక ఇద్దరూనా?" అన్నాడు మళ్ళా

"ఇద్దరూనే ఒక్కరూ అయితే టెలిగ్రామెందుకూ? ఎప్పుడొచ్చినా రావొచ్చు" అన్నాను


Grand concession

ANY SHAPE SAME PRICE

Each Guaranteed 5 Years




5 Jewels Fitted

PRICE Rs 26/- EACH

5 J Sup Chrome 28/- Rolled gold 35/

15 Jewels Chrome 35/- Rolled gold 45/

13" Size round 17/- Centre second 20/-

Pocket Watch 12/- Superior 14/

MODEL PEN SUPPLIERS

POST BOX NO 6772 CALCUTTA-7

"జబ్బుతో వున్నదాన్ని తీసుకురావడం ఏమంత మంచిపనని?"

"ఏమో నాయనా, ఆయనసంగతి ఎవ్వరూ మాట్లాడలేరు" అంది అత్త

అలా అని తిన్నగా వంటింట్లోకి వెళ్లింది వెనకాలే శకుంతల వెళ్లింది నాగభూషణం నేనూ కూర్చున్నాం కాని ఓ నిమిషం తలపట్టుకుని లేచి వెళ్లిపోయాడు

నేను వెళ్లిపోదామా అని ఆలోచిస్తున్నాను కాని ఆ విధమైన ఉత్తరం రాగానే వాళ్లని వొదిలి వెళ్లిపోవడం మంచిది కాదని తోచింది కూచుండిపోయాను

రెండుమూడు నిమిషాలు గడిచాక కాఫీ పట్టుకు శకుంతల వచ్చింది

"చచ్చాంరా భగవంతుడా! మాకూ విచారంగా వుందీ?" అంది నవ్వుతూ

నేనూ నవ్వి "విచారం కాదు గాని మీ అన్నయ్య ఏం జేస్తున్నారు?" అన్నాను

"ఊహూ బెంగెట్టుకు తలపట్టుకు కూచున్నాడు ఫరవా లేదురా అంటే వినడు ఇంకా ఏం జబ్బో, ఎంతమట్టుకో తెలీకుండానే ఏడుపు! టెలిగ్రామిచ్చేటంత వరకూ వొస్తే యింకేం మనకోసం అంటాడు కాఫీ తాగండి చల్లారిపోగలదు!"

"మీ అన్న కాఫీ తాగాడా?"

"తాగకు ఎం సయించలేదంటూనే గళాసుడూ కొట్టేశాడు" అని నవ్వి వెళ్లిపోయింది

ఈలోగా నేను కాఫీ కొంచెం రుచి చూసి "పంచదార చాలలేదు" అన్నాను

"తెస్తా"

తెచ్చిన తరవాత శకుంతలమీద నా స్వేచ్ఛను ఇంకొంచెం పోనిద్దా మనిపించింది ఇందుకు ఒదినగారి జబ్బువార్త దానిలో వాతావరణపు మార్పు కలిగించదా అనే సందేహం మొదట పుట్టింది కాని వాళ్లన్నయ్య ఏడుస్తోంటే నవ్వేందే, అందుచేత మార్పు లేదని తెలియలేదా అనిపించింది

"మా యిల్లూ, మా కాఫీ అన్నీ మీకు తీపె తక్కువ! ఏంజేస్తాం? మా ఖర్మ!" అంది శకుంతల వొస్తూనే

"అది కాదు సంగతి నీ చేతినుంచి ఎంత వీలయితే అంత తీపె తాగేద్దామని!"

చెమ్చాతో తెచ్చిన పంచదార గ్లాసులో వేసి టకటక లాడిస్తోంది ఈజీ చైరులో నడుంవాల్చి ఉన్నాను నేను బల్లమీద కాఫీవుంది వొంగి కలుపుతోంది నేను సరిగా కూచుంటే దాని బుగ్గ అంగుతుంది

కాని ధైర్యంలేక వంగలేదు వంటింటోంచి వాళ్లిద్దర్లో ఎవరన్నా వొస్తే, అని చెయ్యిజాచి దాని చెయ్యి తప్పించి గ్లాసు పుచ్చుకున్నాను అది వెనక్కి లేవగానే నేను ముందుకు వంగాను మాట్లాడకుండానే వెళ్ళిపోయింది దాని చెయ్యి నేను ముట్టుకున్నందుకు ఎలాంటిచూపు చూసిందో నేను చూడలేదు

మరో పది నిమిషాలు గడిచాక నాగభూషణం దిగులుగా వొచ్చి "స్టేషనుకెళ్దాం వొస్తావురా?" అన్నాడు

"నువ్వలా దిగులుగావుంటే రాను"

"అంటే?"

"ఛియర్‌ఫుల్‌గా ఉండాలి"

"చ్చ్ ఏమిటోరా నా మనస్సంతా కలతపడ్డది"

"అవును ఏం మునిగిందనిరా?"

"నీకు తెలీదురా! దాని వొళ్లు మంచిది గాదు చాలా వీక్‌గా వుంటుంది ఏది వొచ్చినా కొంప మునిగినంత అవుతుంది ఆ వేళ నువ్వు లేవూ, మా అమ్మ నాలుగు చీవాట్లు పెట్టేసరికి ఫీవరొచ్చి ఎంతో యిదయింది!" అన్నాడు బెంగగా

"అయితే అస్తమాటూ అలా అవుతుందనా? బావుందిరా! పైగా నువ్వు బెంగపడితే అది ఎక్కువౌతుంది ధైర్యమే ఔషధం"

"టెలిగ్రాంకూడా యిచ్చేశారు ఈయన ఎంత సీరియస్సో యేమిటో!"

"టెలిగ్రామిస్తే సీరియస్సనుకోవాలేమిటి? ఇక్కడ ఎరేంజిమెంట్సూ అవీ చూసుకుందుకి టెలిగ్రామిచ్చేరని నా ఉద్దేశం"

"ఎరేంజిమెంట్సంటే?"

"డాక్టరూ అదీను!"

"మీ మామయ్య అంత చిన్న సంగతికి టెలిగ్రామివ్వరురా బాబూ ఏదో సీరియస్సే అయివుంటుంది"

"అయితే నడు అంత భయపడితే యింకెలాగరా? కొత్తన్నా ధైర్యంలేదు గోరంత చూసి కొండంత అనుకోవడం!"

స్టేషనుకి వెళ్తూ దారిలో వాళ్ల డాక్టరుకి ఈ సంగతి చెప్పి ఆరుగంటలు కొట్టేసరికల్లా యింటికి రమ్మని చెప్పాం

* * * *

కమలకి అంతజబ్బులేదు పట్నంలో కొత్త డాక్టరు సదుపాయం ఉంటుందిగదా అని వెంకటేశ్వర్లు మామయ్య తీసుకొచ్చేశాడు కమలతో వాళ్లమ్మ, అన్న, వచ్చారు

వచ్చిన పదిరోజుల్లో పరవాలేదని అనిపించింది కాని తరవాత మళ్ళా ఎక్కువకావడం ప్రారంభించింది ఇంట్లో వాళ్ళ బెంగలు మరీ ఎక్కువయినయి

ఉన్న విషయం ఏమిటంటే నాగభూషణం సంగతి అటుంచగా ఒక్క వెంకటేశ్వర్లు మామయ్యా శకుంతలా తప్ప మిగతా వాళ్లందరూ బెంగబెంగ! ఏం దారి నాకు అంటుందా తల్లి ఆవిడ సంతానంలో కమల గారాబు బిడ్డ

ఒక నెల గడిచే సరికి కమలస్థితి నేను బెదిరించినట్లే చాలా నీరసం అయింది డాక్టరు చెప్పడానికి భయపడుతున్నాడని నేను తెలుసుకున్నాను ఆనక ఒకనాడు నాతో వేరేగా "ఆకేసు ఫేలయే అవకాశాలే ఎక్కువండీ" అన్నాడు

కమల జబ్బూ ఆ బెంగా అలా ఉండగా ఈలోగా నాగభూషణం అత్తగారూ బావమరిదీ నాలో కొన్ని కొత్త చిరాకులు ప్రవేశపెట్టారు వయస్సున్న మగవాణ్ణి నేను అస్తమాటూ వెంకటేశ్వర్లు మామయ్య ఇంట్లోనే ఉండడం వాళ్లలో ఏమిటో అనుమానం కలిగించింది మా కిద్దరికే పెళ్లవుతుంది గనక వీట్ని నేను లెక్కచెయ్యవలసిన అవసరం లేదు కాని అనవసరంగా వాళ్ల తీక్షణవీక్షణాల్ని అందుకోవడం ఇష్టంలేక వాళ్లింటికి అంత తరుచుగా వెళ్లడం మానుకున్నాను చివరికి కమల చచ్చిపోడం నేను చూడకుండానే జరిగింది చచ్చిపోయిందంటే ఆక్షణాన ఏమాత్రమో ఆశ్చర్యం చూపించాను గాని తరవాత ఇంతకే నను తెలిసిందేగదా, అను


కార్‌బైడ్

గాస్ లాంతర్లు




కొత్త లాంతర్లు, ధరలు తగ్గింపబడినవి 10 సం॥లు గ్యారంటీ గవర్నమెంటు ఆఫీసులలో అప్రూవు కాబడినవి మంచి ప్రకాశవంతమైన వెలుతురిచ్చును వెంటనే ఆర్డరివ్వండి అంత తక్కువ ఖరీదుకు యితరచోట్ల దొరకవు ఖరీదు రు 18/- పోస్టేజి వగైరా రు 5/- లు మూడు వారాలు తర్వాత ఖరీదు రు 36/- లు అవుతుంది

**STANDARD W Co**
Post Box 288, Calcutta 1

కున్నాను కాని కమల చచ్చిపోతుందని నాకు తెలుసు సుమండీ అని వాళ్లతో చెప్పలేకపోయాను

* * *

కమల పోయిననాడు వెళ్లాను, మళ్లా నెలరోజులవరకూ వెంకటేశ్వర్లు మామయ్య ఇంటికి వెళ్లడం మానుకున్నాను వాళ్ల విచారాల్లో వాళ్లుంటే నేను కేవలం శకుంతలకోసం వాళ్లింటికి వెళ్లడం తప్పుగా కనిపించింది పరామర్శకి మావాళ్లందరూ కమలపోయిన పదహారోరోజున వెళ్లారు అప్పటికి కమల తల్లీ అన్నగారూ లేరట

పూర్తిగా నెలరోజులు గడిచాక ఒకనాడు నేను వెంకటేశ్వర్లు మామయ్య ఇంటికి వెళ్లాను ఇంట్లో అంతా దిగులుగా నిర్జీవంగా ఉంటారనుకున్నాను కాని అంతలా ఏం లేదు నాగభూషణం ఇంట్లో లేడు మామయ్య ఊళ్లో లేరు

"ఏమయ్యా రావడం మానేశావ్?" అంది అత్త

"ఏం లేదండీ-మీరు విచారంగా వుంటున్నప్పుడు నేనొస్తే అది మరింత ఎక్కువవుతుందిగాని తగ్గదుగదా, అంచేత రావడం మానుకుంటే మంచిదనుకున్నాను"

"అయ్యో!" అంది ఆవిడ నవ్వి

"నిజం! నేనలాగే అనుకున్నాను"

"పోన్లే ఒంట్లో ఏం చిక్కొగ్గా లేదు కద!"

"లేదండి నాకసలెప్పుడూ ఏ జబ్బూ రాదు"

"పోనీ, మా పిల్ల సుఖపడుతుంది" అని నెమ్మదిగా అనుకుందావిడ

"భూషణం ఏడీ?"

"శకుంతల నడిగినట్టున్నావు! వాడికేం ఊసుపోలేదుట అలా తిరిగొస్తానని పోయాడు మీ మామయ్య సిస్తులు వసూలు చెయ్యడానికి వెళ్లారు"

"భూషణం ఎంతసేపట్లో వొస్తాడో"

"కూచో వాడూ అట్టే తిరిగే రకం గాదు ఇకనో ఇప్పుడో వొచ్చేస్తాడు"

లేచాను సావిట్లోకి పోయాను ఈజీ చైర్లో కూచుని పక్కని స్టూల్ మీద నున్న ఒక పత్రిక తిరగవేస్తున్నాను వెనకాల గాజుల చప్పుడయ్యేవరకూ తిరగవేశాను అప్పుడు చూశాను

శకుంతల కాఫీ తెచ్చింది

"ఇదేమిటి?"

"కనపడ్డంలేదూ, కాఫీ!"

"మీకు వేళాపాళా తెలీదులా వుందే! సాయంకాలం అసలుసందెవేళ కాఫీయేమిటి?"

"అది అసలుసంధ్యకాదనీ అసుర సంధ్యనీ కదండీ తమరిదివరకు చెప్పారు!"

"పోన్లే కాని ఇప్పుడు కాఫీయిస్తే ఏమనుకోడం!"

"ఆహా! ఏమి నా భాగ్యము! అనుకోనితగాలి!"

"ఏం భాగ్యం!" అని వెటకారంగా చెప్పి కాఫీ తీసుకున్నాను

"పంచదార సరిపోయిందీ?"

"నీ చేతుల్లోంచి వొచ్చింది ఎప్పుడూ తియ్యగానే ఉంటుంది" అన్నాను గ్లాసు కింద పెడుతూ

"ఈ కవిత్వం ఎన్నాళ్లబట్టి?"

నేను జవాబు చెప్పలేదు మౌనంగా కాసేపు గడిపాం

"ఇంకేమిటి విశేషాలు?" అన్నాను

"ఉండండి"

లోపలికి వెళ్లి ఒక కార్డు పట్టుకొచ్చింది

శ్రీ బావగారికి,

మీరు రావడం మానుకొని నెలఅయింది కారణం తెలియదు మీరు ఊళ్లో లేరేమో అనుకోవలసి వస్తోంది ఊళ్లోవుంటే వస్తారని తెలుసు మాకేమీ తోచడం లేదు ఫిడేలు ముట్టుకుందికి మనసు రాదు అమ్మ ఎంతసేపూ ఏదోపని కల్పించుకుంటూ మాటాడకుండా ఉంటోంది అన్నయ్య దిగులుగా మాట్లాడకుండా పడుకుంటాడు నాకు అల్లిక ఒక్కటే పని బాగు లేదు నాన్న వారానికోసారి ఇంటికి ముఖం చూస్తారు మీరు ఊళ్లోవుంటే ఒకసారి తప్పకుండా రండి మీ శకుంతల"

"ఏమిటిదీ?"

"ఉత్తరం"

"అవును—మొన్నటి డేటుంది, పోస్టు చెయ్యలేదేమా అని!"

"వెళ్లడానికెవరూ లేక, పైగా ప్రతీ నిమిషంలోనూ మీరు ఊళ్లో వుంటారో ఉండరో అని భయంకొద్దీను"

"బాగుంది ఊళ్లో వుండకేం చేస్తాను?-అయితే ఈ నిర్జీవ వాతావరణం అంతా నేననుకున్నట్టే పెరిగిందన్నమాట!"

"అంటే?"

"నేను రోజూ వొద్దామా అనుకుంటూ మళ్లా విచారంలో మునిగి కృశించిన మీరు ఎవరూ నాతో మాట్లాడ్డానికి తగిన ఓపికతో వుంటారనుకోలేదు"

ఓపిక వుంది ఉద్దేశమూ వుంది మరొస్తే ఏమిటో అందరికీ సరదాగా వుంటుంది"

"ఓస్!"

"ఓస్ కాదు ఆ పేకాటలో, ఈ హాస్యమాడడమో ఏదో సరదాగా పొద్దుపోతుంది పోనీ చూడండి, పేకదస్తా ఆ వాచీ స్టేండు మీద వుందా, రోజుకో యిరవై సార్లు నేను తప్ప మరెవ్వరూ దాన్ని చూడలేదు"

"చూళ్లేదంటే తప్పా? మీ అన్నయ్య సంగతి నీకు తెలీదూ? ప్రతిదానికీ ఏడవవలసినదానికి వయ్యిరెట్లెక్కువ యేడుస్తాడు నిజమేనా?"

"నిజమే"

"మరి అలాంటివాడు పేకవేపు చూళ్లేదని చెప్పుకోడం దేనికి?-ఇదుగో యిలాంటి వొచ్చి నేనుకూడా మీకు ఏమాత్రం ఉపకారం చెయ్యలేనేమో అని భయపడి రావడం మానేశాను లేకపోతే మీ యిల్లు నాకేం చేదు గాదు నా బ్రతుకులో జ్ఞానం వొచ్చిన తరవాత ఎక్కువకాలం ఇక్కడే వున్నాను"

నాగభూషణం తలుపు కొట్టాడు

"అమ్మా!"

"అడుగో అన్నయ్యొచ్చేడు" అని శకుంతల వెళ్లి తలుపు తీసింది నాగభూషణం వచ్చాడు వాడి మొహంలో విచారం ఛాయలు అట్టే మునుపు ఉన్నకంటె ఎక్కువగా కనపడలేదు

"ఏంరా, ఎక్కడా కనపడ్డం మానేశావ్!" అన్నాడు

వాడి విచారం సంగతి జ్ఞాపకం చెయ్యడం బాగా తోచక "ఏం లేదురా!" అనేశాను

"ఊళ్లో వున్నావా?"

"ఊళ్లోనే వున్నాను"

శకుంతల వెళ్లిపోయింది

"జీవితంలో కష్టాలు ఇప్పట్నించే ఆరంభమౌతా యనుకోలేదురా!" అన్నాడు నాగభూషణం కొద్దిసేపు గడిచాక, కూచుని

"ఏమో కష్టాలకి ఆరంభమూ అంతమూ ఉంటాయని నా ఉద్దేశం కాదు ఎప్పటికప్పుడే ఆరంభం ఎప్పటికప్పుడే అంతూ!"

"నాకు తెలిసినంతమట్టుకు నాది బహుసున్నితమైన మనస్సురా అతి చిన్న విషయానికి కూడా పెద్ద ఆరాటం పొందుతాను ఈ నెల్లాళ్లూ ఎలా గడిపానో ఆ భగవంతుడికే ఎరుక!"

"విన్నాను శకుంతల చెప్పింది కాని ఈ మారెప్పుడూ అలా అడ్డమైన వేళలా పడుకోకురా భాయ్ ఫీవరొస్తుంది పైగా అజీర్ణం అవీ వొస్తాయి"

"ఏడిశాయి నాకేం రాలేదు"

"రాకపోతే మా లింగమూర్తిలా అదే అలవాటయిపోతుంది అతను మానేవు కదూ, పడుకుంటే గాని ఉండలేడు!"

"అతనా? అవును" చిన్న నవ్వు ఇప్పటికి చూశాను

"పైగా బహు మర్యాదగా 'ఐ లవ్ ఈక్' అంటాడు!" అన్నాను నవ్వు కొంచెం పెద్దదిచేసి

"మనస్సంత చెడిపోయిందిరా ఎక్కడా రిక్రియేషను కూడా లేదు పోనీ నువ్వంటే కొంత ఏదో పూసుపత్తోంది" అన్నాడు మళ్లా నిర్వేదంతో

"నే నేమి టనుకున్నానంటే నువ్వీ విచారంలో ఉండిపోయి నేనొచ్చినా ఏం లాభం ఉండదనుకున్నాను"

లేదన్నట్టు తల వూపాడు

"కాసేపు బ్రిడ్జి వేసుకుందాం వొస్తావా?" అన్నాను

"నీకటి"

"డాబామీదికి పోదాం"

"పద నేనెల్లి కొంచెం మంచి నీళ్లు తాగి వొస్తాను"

* * * *

'నే నిక్కడుంటె ఏమమ్మా?' అన్నాను మా అమ్మతో

'ఏమని మళ్ళా అడుగుతాడూ! నువ్వు రావాలిరా! అంతే'

'నేను రాకపోతే ఏమి?'

'ఒరే బాబూ, మాట అనెయ్యగానే సరికాదు కొంచెం ఆలోచన వుండాలి'

'ఆలోచించే అంటున్నాను నాకక్కడేం బాగుండదు ఒట్టి పల్లెటూళ్ళో ఏం పూసుపోతుంది? ఇక్కడైతే'

'వాళ్లింటికీ వీళ్లింటికీ తిరుగుతూండొచ్చు అంతేనా?'

'పోన్లేమ్మా నువ్వెప్పుడూ యింతే'

'అవును, చెప్తూంటే నీకు కొంచెం కూడా సిగ్గు లేదేమి? ఎవరేమనుకుంటారో అన్న భయం లేదేం? ఇదుగో ఆఖరుమాట నువ్వు మాతో రావలసిందే ఇక్కడుండడానికి వీల్లేదు'

దీంతో అమ్మమాటలు నాకు అర్థమయ్యాయి మరి నేనేమీ అనలేదు సాయంకాలం వేళ వెంకటేశ్వర్లు మామయ్య ఇంటికి వెళ్లాను

'మే మందరం కలిసి మామామయ్యగారింటికి వెళుతున్నాం మళ్లా రెండు నెల్లకిగాని రాకపోవచ్చు' అన్నాను సావిట్లో కూచున్న నాగభూషణంతో

'దేనికి?'

'మామయ్య రమ్మని ఉత్తరం రాశాడు మా చెల్లికి సంబంధం చూస్తానని చెప్పాడు ఎవరెవరో అడుగుతున్నారట ఇంటల్లుళ్ళకి కూడా దూరమనీ వ్యవహారం కొంచెం కష్టంగాఉందనీ రాశాడు పైగా ఇక్కడుండీ చేసే పనిలేదుగా! పోతున్నాం'

'నువ్వూ వెళుతున్నావా?'

'మరి అన్నమాటేగదూ అర్థం!'

'నిన్న నాతో మాటాడుతూ బ్రహ్మరుద్రులొచ్చినా యిక్కణ్ణించి కదలనన్నావ్?'

'ఏం చెయ్యను మరి? మా అమ్మ ఇలాంటిదని తెలియలేదు'

ఆ వేళ శకుంతలను ఒంటరిగా కలుసుకొనే అవకాశం కలుగుతుందనిపించలేదు మర్నాటి ఉదయం ఎనిమిది లోపునే ప్రయాణం దాంతో చెప్పకుండా పోవడం కష్టంగా తోచింది

చివరికి వెళ్లిపోయే ముందు పోనీ ఓసారి ప్రయత్నిద్దామని పెరట్లోకి వెళ్లాను బిందెలోకి నీళ్లు తోడుతూంది శకుంతల

"ఇవాళ నీతో ఓ పెద్ద విషాదవార్త చెప్తున్నాను" అన్నాను

'ఏమిటండోయ్?'

'నేను మా మేనమామగారింటికి వెళ్తున్నాను మళ్లా రెండు నెల్లకి గాని రాకపోవచ్చు'

'ఇంతేనా?'

'హుం నీకలా అనిపిస్తోంది గాని నన్నర్థంచేసుకో గలిగితే ఎంత బాగుణ్ణు! నేను వెళ్లలేక వెళ్లలేక వెళుతున్నాను తెలుసా?

"అంత బలవంతంమీద వెళ్లకపోతే ఏమండీ?"

"మా అమ్మొప్పుకోదు నే నొక్కణ్ణే యిక్కడుంటానే అంటే నీ కేమన్నా సిగ్గు లేదేనుంది"

'అవును మీకు నిజంగానే సిగ్గులేదు' అంది నవ్వుతూ

'పాన్లే ఏం జేస్తాం మగాణ్ణి నాకు సిగ్గక్కర్లేదు కాని నీకు ఒక్క పిసరన్నా నామీద సానుభూతి లేకపోవడం నాకు కష్టంగా వుంది'

'ఇంకా ఏమేమున్నాయి?' అంది ఇంకా నవ్వుతూనే

'నీకంత నవ్వులాటగా వుందిగనక ఒంట్లో మా గొప్ప మంటగా వుంది

ఈ మాట అనేసరికి నీళ్లబిందె బుజాని కెత్తుకుని 'అయితే పోసెయ్యనా?' అంది

నేను నవ్వాను 'ఇంటి కెళ్ళడానికి ఓ పంట్లామూ షర్టూ ఇవ్వగలిగితే పోసెయ్' అన్నాను

'అః, పాపం! మీ కోసమనుకున్నారేమిటి కష్టపడి తోడింది! అరిటిచెట్టుకి మీరు తోడుతానంటే పోసేస్తాను'

అలా అంటూనే అరిటిచెట్టుదగ్గిరికి పోయి నీళ్లుపోసి మళ్లా వొచ్చి నిశ్శబ్దంగా నీళ్లు తోడుతోంది

'ఇదుగో శకుంతలా, ఓ సంగతి చెప్తాను కాస్త దానికి ఇటూ అటూ ఉన్నది చెప్తావా?'

'ఏమిట?'

'సీరియస్‌గా మాట్లాడుతున్నాను నువ్వేమన్నా విట్టు చేశావంటే ఒళ్లు మండి ఇక్కణ్ణించి పోవలిసొస్తుంది'

శకుంతల మాట్లాడలేదు

'నాకో పెద్ద భయంవుంది ఈ రెండు నెలల్లోనీ మీ నాన్ననీ అమ్మనీ మభ్యపెట్టి ఎవరన్నా రిన్ను మాట్లాడుకుంటారేమో అని!-దీని సంగతి కాస్త చెప్పూ?'

'అంత భయమైతే యింకెలాగ?'

'అది కాదు ప్రశ్న ఒకవేళ అలాటిదేమైనా రాగలదా అని!'

'అలాటిదేమైనా అయినప్పుడు మీ రిక్కడుంటేమాత్రం ఏమయినా చెయ్యగలరా?'

'—నువ్వు సరిగ్గా నా సంగతంతా తెలుసుకున్నావు గాబట్టి నా వీక్‌నెస్ కూడా గుర్తించావు నాకెంతుకు తృప్తిగా వుంది నువ్వు నా స్నేహితుల్లో బెస్టు కాని అలాటిదేమైనా అయితే నే నిక్కడుంటగా జరిగేదానికీ లేకపోతే జరిగేదానికీ భేదం ఉంది నే నిక్కడుండగా జరిగితే ప్రతీ నిమిషంలోనూ పోరాడి ఓడిపోయో, లేక మరో విధంగానో నువ్వు నాకు లేకుండా పోయే నష్టాన్ని చివరివరకూ, చివర్కి సమర్థించుకోగలను కాని నేను అక్కడుండగా జరిగితే అంతా, నువ్వనే పదార్థం అంతా

(28-వ పేజీ చూడండి)


## రు 100 బహుమానం

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లు దాకా నల్లగా ఉంచును ఇది మీ దృష్టిని వృద్ధి పరచి తల నొప్పిని కుదుర్చుతుంది కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ 2-8-0తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి హెచ్చుగ తెల్లబడితే 3-8-0 (మూడు ఒకసారి 9-0-0) తలంతా తెల్లబడితే రు 5-0 0 (మూడు ఒకసారి రు 12) కొనండి ఇది అబద్ధమని బుజువుచేసిన వారికి రు 100 బహుమానం పూర్ణ విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి

**Bharat Kalyan Aushadhalaya**

Post Bag No 6725, Calcutta (A P)

# కుండపెంకులు

(౨౨-వ పేజీ తరువాయి)

ఒక్కమారు అన్యాయంగా నాకు నష్టపోయావనిపించి దుఃఖభారం ఎక్కువ తాకిడితో తగుల్తుంది ఈ సంగతి గుర్తించావను కుంటాను’

సంజచీకట్లో కూడా శకుంతల ముఖం లోని ఎఱ్ఱదనాన్ని గుర్తించాను ఆనక కొంచెం బెంగగా ఈ మాటలు వచ్చాయి ‘అలా అయ్యేందుకు రెండు నెల్లు చాలవులెండి’

‘ఆమాత్రం ధైర్యం నువ్వు చెప్తే చాలు నేను హాలిండియా అంతా తిరిగొచ్చేస్తాను’

‘అంతగా ఏమయినా అయితే మీకు ఉత్తరం రాస్తానుగా!’

‘ఆమాటే నువ్వంటావా లేదా అని చూస్తున్నాను ఇంక నాకు నిశ్చింత ఎడబాటులో విచారం తప్ప మరేం లేదు’

‘మా నాన్న అసలల్లా మారిపోయేవారని మీ ఉద్దేశమా?’

‘అంటే?’

‘అంటే యేమిటి? ఆయన ఏ వుద్దేశం కలిగున్నారో మీకు తెలీదా యేమిటి?’

‘నీకు నమ్మకమేనా, ఆ పాత ఉద్దేశం మీద?’

‘మీరూ తక్కువ్వారు కాదే! అమ్మనాయిశో, ఏమి అమాయకు లనుకున్నాను గాని మీరూ కొన్న ఖరీదుకున్నారు మెల్లి మెల్లిగా నా సంగతీ నాన్నగారి సంగతీ కనేసుకున్నారు’

‘అలా అనుకుంటున్నా వన్నమాట నా మనసులోని ఆరాటం నీకేం తెలియదని మళ్లా నా కర్థమైంది’

‘అర్థమైందండీ బాబూ తమ రేమంత హైక్లాసు మనుష్యులని?’

* * * *

‘ఎవరికిరా బాబూ ఉత్తరం?’ అన్నాడు మామయ్య

‘అది నీ జ్యూరిస్ డిక్షన్ కాదు’ అన్నాను నవ్వి

‘కాదులే సంగతడిగాను’

‘తెలుసుకోడంవల్ల లాభం లేదని చెప్పాక తెలుసుకోవడం మానుకుంటావా?’

‘లాభం లేకపోవడ మేమిటి? ఈ ప్రపంచంలో ఎంత జ్ఞానాన్ని వీలయితే అంత జ్ఞానాన్ని బుర్రలోకి ప్రవేశపెట్టాలని నువ్వే అంటేవిగా! మరి అలాటప్పుడు లాభంలేని జ్ఞానం ఉంటుందా?’ అని నవ్వాడు మామయ్య

‘పోనీలే, ఆ వాక్యాన్ని ఉపసంహరించుకుంటున్నాను ఈ వుత్తరంగురించి అడగడం మానుకో’

‘ఉపసంహరించుకుందికి వీల్లేదే కాలు జారితే తీసుకోవచ్చుగాని నోరు జారితేనా?’

‘ఏమైనా సరే బావబ్బబూ, దీన్ని గురించి నన్నేం అడగవద్దు నన్ను ఇబ్బంది పెట్టవద్దు’ అని మడిచి జేబులో పెట్టేశాను ఉత్తరాన్ని

“నువ్వు చెప్పకపోతే నాకు తెలీదా ఏమిటి? పేరు శకుంతల డాటర్ ఆఫ్ వంకటేశ్వర్లు”

‘సరే ఆమాత్రం తెలుసుకున్నవాడివి ఇంకా ఎందుకు నన్ను వేధిస్తావు?’ అని కొంచెం చిరాగ్గా అడిగాను

‘ఊరికె నే, నీ సిగ్గు ఎంతవరకో చూదామని’

‘సిగ్గు కేముందీ? ధైర్యంగానే చెప్తాను నేను పెళ్లే చేసుకుంటే శకుంతలని తప్ప ఇంకెవర్నీ చేసుకోను’

‘ఆ పెళ్లే ఏమంటుందో తెలీదు గాని!’ అన్నాడు మామయ్య ఎకసక్కెంగా

‘అది సమస్యరూపం దాల్చుతుందో లేదో చూసుకొని మరీ వొచ్చాను నిర్ణయానికి అమ్మతో కూడా చెప్పాను నా పెళ్ళికి తనేమీ ప్రయత్నించక్కర్లేదని’

‘నాలుగు గోడలూ బందోబస్తు చేసుకొని మరీ వున్నావన్నమాట’ అన్నాడు మామయ్య సరదాగా

‘నీకంత తేలిగ్గావుంది నా జీవితసమస్య అంటేను!’

‘ఒరే బాబూ, మేమూ మనసులు గలవాళ్ళమేన్రా నాయనా కాని మా కాలాల్లో ఇంత ఎరగం పట్నంవాసం ఎంత పనైనా చేస్తుంది మరి!’

‘నేను పట్నంలో అడుగుపెట్టక ముందు నించీ వుందీ కథ వంకటేశ్వర్లు మామయ్య మొదట్నించీ అంటున్నదే’

మామయ్య నన్ను ఈవిధంగా కదిపించడంవల్ల నాకు శకుంతలమీద ప్రేమ ఎక్కువేఅయిందని నే ననుకున్నాను ఉద్దేశం ఉన్నదే, శకుంతలనే పెళ్లిచేసుకుందామని, అదంతా గట్టిపడ్డది ఈ సంగతే శకుంతలకు ఉత్తరంలో రాశాను-ప్రణయానికి ఎన్ని ప్రతిఘటనలొస్తే చక్రవడ్డీలాగ ప్రణయం పెరుగుతుందని!

ఇంకో విషయం కూడా ఉంది మామూలుగా అందరూ విరహం కష్టమంటూంటే నేనూ కష్టమే అనుకొని మొదట విరహంలో పడడానికి విచారించాను కాని ఎంతసేపూ దగ్గిరున్నప్పటి ప్రేమకు విరహంలో ప్రేమ ఏమీ తక్కువకాదు ఎదురుగుండా మనిషి కనపడుతూ సంభాషించేటప్పటి భావనిభజనకంటె, ఒంటరిగా వుండి మనసులో ఆశాసౌధాలు నిర్మించుకొనేటప్పటి భావవిజయంలోని సౌఖ్యమే ఎక్కువ పైగా ఎదురుగుండా మనిషి ఉండేటప్పుడు పెద్ద స్ఫూర్తిగాని విశదీకరణంగాని ఆశించలేము దూరంగాఉంటే అంతా విపులంగా ఉత్తరంలో రాయగలము, రాయించుకోగలము సంభాషణకంటె విశదీకరణమే ఎక్కువ బాగా తోచి నాకు విరహంలో కష్టం స్ఫురించలేదు

కాని మొట్టమొదటి వుత్తరానికి శకుంతల రాసిన జవాబు దీనికి వ్యతిరేకంగా వుంది నేను ఏ భావ వ్యక్తీకరణంకోసం ఆశించానో అది కాలేదు ఏ విశదీకరణంకోసం అఱ్ఱులు చాచేనో అది అందలేదు కేవలం ఇలా వున్నది శ్రీ బావగారికి, మీ ఉత్తరం అందింది జవాబు ఎంత మధురంగా రాస్తావో అంటారు కాని ఏం రాయనూ? నా చుట్టూ ఏమున్నాయి ఉత్తరంలో రాయవలసినంత ముఖ్యమైన సంగతులు? మీకు ఊసుపోవడం లేదన్నారు ఇక్కడ నాకేం అంత కష్టంగా లేదు మీకు కూడా కష్టంగా లేదనే నా నమ్మకం కేవలం క్షేమజంకోసమని అలా రాసివుంటారని అనుకుంటున్నాను ఇందువల్ల నన్ను అన్యథా భావించరని తలుస్తాను అంతా క్షేమం-మీ శకుంతల ఈ వుత్తరంచూసి నేను మొదట కొద్దిగా కోపగించుకున్నాను శకుంతల నిర్మొగమాటానికి కాని నెమ్మదిగా ఆ నిర్మొగమాటంగా చెప్పిన సంగతి నిజమేనని గుర్తించుకున్నాను

ఇంకో ఉత్తరం నేను ఇల్లుబయలుదేరిన రెండునెలలకి వచ్చింది ‘ఈ మధ్యన మాయింటకి ఎవరో గూరపుబంధువులు మనిషితో ఉత్తరం పంపారు, నన్ను వాళ్ల కుర్రాడికి చేసుకుంటారట, మా నాన్నగారు ఇదివరకు మీ అమ్మతో మన సంగతి చెప్పారుట-కాని ఆవిడ ఊరుకొనేదట-అందుచేత ఆవిడ ఇష్టం కనుక్కుంటికని మీ ఎడ్రసుకోసం ప్రయత్నించారు మీ ఎడ్రసు నాకు తెలుసునని ఆయన ఎందుకో గుర్తించలేకపోయారు మరి అడగకుండా నేనుమాత్రం ఎందుకు చెప్పాలి?’


## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహాచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి

# గ్రంథసమీక్ష

"ఎవరు దొంగ" - నాటిక - కర్త శ్రీ ఆచార్య ఆత్రేయ - ప్రకాశకులు అరుణ రేఖా పబ్లికేషన్సు, నెల్లూరు - వెల తెలియదు

ఆచార్య ఆత్రేయ యువకుడైనా నాటక కర్తగా ఇప్పటికే ఆంధ్రదేశంలో చాలా కీర్తి గడించాడు "ఎవరు దొంగ" అన్న నాటిక ఆత్రేయ ప్రతిభకు మరొక నిదర్శనం

ఈ నాటకంలోని శిల్పం శక్తివంతమైనది ఇది సంఘానికి అద్దం పట్టటం కాదు, బరువైన గొడ్డలి ఎత్తి సంఘం తాలూకు కుళ్లు భాగాలమీద బలంగా కొట్టటం అందుచేత ఇటువంటి నాటకాలు చూసేటప్పుడు ప్రేక్షకులు నాటక ప్రభావానికి బలంగా గురి అవటం జరుగుతుంది ఈ నాటక శిల్పం క్లిఫోర్డ్ జిడెట్స్ మొదలైన పాశ్చాత్యులు సృష్టించినదైనప్పటికీ కాల పరిస్థితిని బట్టి మన సమాజానికి చాలా ఉపయోగపడుతుంది ఈ శిల్పం ప్రేక్షకులను నటులకూ, నాటకానికీ చాలా దగ్గిరిగా తెస్తుంది నాటక రచయితా, ప్రకాశకులూ ప్రశంసనీయులు

"స్నేహమయి" - పద్యకావ్యం - కర్త శ్రీ శొంఠేరాల సత్యనారాయణ, తెలుగు పండితుడు, శరభయ్యగుప్త హైందవోన్నత పాఠశాల, పత్తేనపల్లి - వెల ఒక రూపాయి

ఇది ప్రణయకావ్యం విప్రలంభ శృంగారంతో కూడుకున్నది గ్రంథానికి "తిలకము" వ్రాసిన శ్రీ వీరరాఘవాచార్యులు గారు ఈ గ్రంథాన్ని గురించి పొగడుతూ "ఇట్ట భూషను తొలుదొల్త ఆంధ్రి సమర్పించినవారు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు తరువాత శ్రీ నండూరి సుబ్బారావు గారు తృతీయుడీ సత్యనారాయణ" అన్నారు అది అతిశయోక్తిగా కనపడుతుంది ఇందులోని కవిత్వం మాట ఎట్లాఉన్నా నవ్యాంధ్ర సరస్వతి కిప్పుడు కావలిసిన భూషలు శృంగార కావ్యాలు కావేమో

★

ఒక్కమారు భయమూ ఆత్రుతా నన్ను చుట్టేశాయి మా అమ్మమీద కోపం కూడా వచ్చింది ఇలాటి దుర్భావమేకదా జీవితాల్ని నాశనంచేసేది! తనకి కూడా ఇష్టమాయె - మే మిద్దరం ఒకచోట ఉండడం - మరి ఈ ఊరుకోవడం దేనికి, నన్ను శకుంతలనుంచి దూరం చెయ్యడం దేనికి?

మా అమ్మ నా రహస్యాన్ని రహస్యంగానే ఉంచుతుందనుకున్నాను అనుకొని రోజూ మనవూ రెప్పుడు వెళదామని నిలదీయసాగాను ఈ సంగతి ఇతరులకి తెలియకూడదని కోరాను మనసులో కాని అమ్మ మామయ్యతో చెప్ప కొంతసేపూ, సొంతంగా సూటిపోటు మాటలని కొంతసేపూ నన్ను బాగపెట్టింది నాకు శకుంతలపైగల ప్రేమను ఇతరులకు తెలీయకుండా దాచడం నా మతంకాదు కాని కేవలం శకుంతలకోసమే మావూరు వెళతానంటున్నానని అందరికీ తెలిస్తే సహించలేను అది ఇతరులకి సన్మార్గంలో అర్థంకాక నవ్వులాటలుగా అర్థమౌతుంది అలా నవ్వుకుంటే నాకు ఆత్మద్వేషమే కలుగుతుంది

ఆ వుత్తరం వచ్చిన వెలగోజులవగకూ ఇలాగే అయింది తరవాత ఒకనాడు మా అమ్మ నోటంట ఇంకొకరి చెవికి పోతున్న శబ్దాన్ని గుర్తించాను 'ఎల్లుండి విదియ నాడు పోతున్నాం' మొట్టమొదట నాకు నమ్మకం కలగలేదు కాని ఆ వేళ మామయ్య "అదేమిటక్కా, దసరా దశమిదాకా ఉండరాదా" అన్నాడు దాంతో నిజమేనని తట్టింది మా అమ్మ "కాదురా ఇది ముందు చూసుకుంటేగాని ఏమిటో బెంగలా వుంది రాత్రీపగలూ ఆనక అక్కడయిల్లు కటిక ఎలా వుందో ఏమిటో - మూట్లెయిపోయింది వొదిలి" అంది

రెండు రోజుల్లో మేం బయలుదేరి వచ్చేశాం (ఇంకా వుంది)


# శ్రీ అంబాళ్

ఆఫీసరస్ నస్యము




1 తులము టప్పాలలో అన్నిచోట్ల దొరుకును

శ్రీ అంబాళ్ అండుకంపెని,

తపాలు పెట్టె నెం 3 మదరాసు

**సీరియల్:**

పెద్దకథ:

# కుండపెంకులు

**శ్రీ భమిడిపాటి రామగోపాలం**

(గతసంచిక తరువాయి)

ఇంటికి రైలుస్టేషన్ నించి బండిలో వస్తున్నాం మధ్యదార్లోనే వెంకటేశ్వర్లుమామయ్య ఇల్లు దిగి వాళ్లని ఓసారి చూసొస్తానందా మనుకున్నాను కాని అమ్మ ఒప్పుకోదు పైగా అడగడానికి నాకే సిగ్గువేసింది - చెల్లెళ్లూ తమ్ముడూ ఏమనుకుంటారో! అని

చివరికి ఇంటికెళ్ళి భోజనంచేసి మధ్యాహ్నం కాఫీకూడా కానిచ్చి సాయంకాలం నాలుగు కొట్టాక "అలా వెళ్ళొస్తానమ్మా!" అని చెప్పాను

"ఎక్కడికి? వెంకటేశ్వర్లుగారింటికేనా?" అంది నవ్వుతూ

"కాదు"

"నాకు తెలీదనుకోకు"

"అనుకోడమేమిటి నీకు తెలీదు అలా తిరిగి, వొచ్చేటప్పుడు వాళ్ళింటికెల్తాను"

కాని అది అబద్ధం నేను తిన్నగా, తడబడుతున్న కాళ్ళతో వెంకటేశ్వర్లు మామయ్య ఇంటికి వెళ్లాను దారి అంతా ఎలా పలకరించాలి, ఏం మాట్లాడాలి అనుకున్నాను కాని ఏం తేలలేదు

తలుపు తీసేవుంది ప్రవేశిస్తూండగా అత్త కనపడ్డది "ఏమండోయి అత్తగారూ!" అని నోరారా పిలిచి ఆ భావానికి ఆశ్చర్యపడ్డాను

ఆవిడ నవ్వి - "ఓహో, ఎప్పుడేమిటి రావడం?" అన్నది

"పొద్దుట పదింటికి - భూషణం ఉన్నాడా?"

ఇంతలో శకుంతల, మరోయిద్దరు ఆడపిల్లలూ గదిలోంచి ఇవతలికొచ్చారు "ఓహో, బావగారు ఎప్పుడు రావడాలు?" అని నేను ఏం చెప్తున్నానో వినిపించుకోకుండానే వీధిలోకి వెళ్లిపోయింది నేను ఆశ్చర్యంతో చూస్తున్నాను

"మా చెల్లెలు గారి పిల్లలు నలుగుర్నీ తీసుకురమ్మని ఎంతో ఇదయింది శకుంతల మీ మామయ్యగారు వెళ్ళి తీసుకొచ్చారు బొమ్మలకొలువూ గట్రా మా గొప్ప హడావిడిగా యిల్లు పగలగొట్టేస్తున్నారు" అంది అత్త

"వేడుకలంటే ఆడవాళ్ళవే" అన్నాను

అత్తయ్య ఇంట్లోకి వెళుతూ "రా యిలాగ!" అంది

నేనూ వెళ్ళాను

వంటింటి గుమ్మందగ్గర కెళ్ళి "అమ్మాయి సీతమ్మా! కొంచెం కాఫీ కలుపమ్మా! అంది అత్త

"ఒద్దత్తా, నే నింటిదగ్గర తాగే వొచ్చాను"

"పోనీ ఏంపోయింది మరోమాటు తాగుదువు గాని

వంటింట్లో ఉన్న ఆవిడ "యితనెవరూ? ఎక్కడో చూసినట్టుందే!" అన్నది

"ఆఁ - భూషణం పెళ్లిలో చూసివుంటావు మీ పెదనాన్నగారి మేనత్త మనవడు"

"ఓహో ఆ యబ్బాయా? చాలా పెరిగిపోయాడే!"

"బాగా చెప్పావు, పెరక్కుండేస్తారు?"

"ఇతనికేగదూ, శకుంతలని - ?"

"ఆఁ యితనికే"

నేను అక్కణ్ణించి కదిలి ముందు వీధివేపు వెళదామనుకొని మళ్ళా పెరట్లోకి వెళ్లాను ఊరికే వెళ్ళడం ఏమిటన్నట్టుగా కాళ్లు కడుక్కుని ఇవతలికొచ్చేశాను

భూషణం ఎక్కడా అలికిడి లేదు మామయ్యమాత్రం అదుగో గదిలో ఇంకా నిద్రపోతున్నారు

మళ్ళా వంటింటివేపే వెళ్ళాను అత్త పొయ్యిదగ్గిరుంది ఇంకెవరూ లేరు తిరిగి చూస్తే ఇందాకటి ఆవిడ నూతిదగ్గిర వుంది

"భూషణం లేడా?"

"లేడు నాయనా, వాడేమిటో మతి చెడినట్టుంటాడు ఆమధ్య వాళ్ల మామగారొచ్చి ఎబ్బెబ్బె కుర్రాడు బొత్తిగా చెడిపోయినాడంటూ వాళ్లవూరు తీసుకుపోయినారు ఇప్పుడు కమల నెరుగుదువుగదూ నువ్వూ? - ఎందుకెరగవూ? ఆపిల్ల చెల్లెలే వుంది శాంత అని దాన్నిచ్చి పెళ్లిచెయ్యాలని ఆయన వుద్దేశం మీ మామయ్యగారు వాళ్లిల్లు అచ్చిరాదంటారు ఏమిటో అచ్చిరావడాలూ మానడాలూ నమ్మేస్థితిలో లేరు మనుషులు ఏమంటావు?"

"నాకు అలాంటివాటిమీద బొత్తిగా నమ్మకం లేదు"

"కూచో అలా, పీటేసుకుని - మావాడికూడా, కమలన్నా, వాళ్ళ వంశమన్నా చాలా యిష్టం అసలు లేకపోతే వాడు వెళ్లేవాడేకాదు అలాగ - ఎలాగైనా ఆ శాంతే అయితే కొంత బాగుంటుంది చూడూ మరి ఆ యింటోం చొచ్చిందయితే దుఃఖం కొంత తగ్గుతుంది - ఆయన చెప్పినట్టు - ఇదుగో కాఫీ తీసుకో"

"చాలా వేగం అయిపోయిందే!"

"మీ మామయ్యకోసం చేశాను ఆయనింకా లేవలేదు లేస్తే మళ్ళా చెయ్యొచ్చని ఆవిరిమీద పెచ్చబెట్టిచ్చాను తాగేయ్"

"అయితే భూషణం ఇప్పట్లో రాడన్నమాట"

"అంతే మరి దసరాపండుగ ముందుంది గదా రానిస్తారా వాళ్ళుమాత్రం?"

"నేను మావాళ్ళతో బయల్దేరేముందు మళ్ళా పట్నం వెళ్తున్నాం గదా, ఊసుపోతుందనుకున్నాను తీరా వొస్తే వాడూళ్ళో లేడు సరిపోయింది"

"ఊసుపోవడానికేం, వొస్తూపోతూ వుంటావు, ఏం వాడొక్కడికోసమే రావాలేమిటి? - లేదాల్లో లే సీతమ్మా, మీ పెదనాన్నగారింకా పడుకున్నారు, వెళ్ళి లేపిరామ్మా!"

సీతమ్మ బిందె దింపుకుని మళ్లా వెళ్ళిపోయింది

'ఈవిడ మీ చెల్లెలుగారి పెద్దకూతురా?"

'ఆఁ రెండోదీ మూడోదీ శకుంతలతో పిలవడానికి వెళ్లేరు నాలుగోది ఆ బొమ్మల గదిలో వుంది'

'మగపిల్లలేరా?'

'ఎవరికీ, మా చెల్లెలికా, లేకేం, ఉన్నారు దీని తరవాత ఒకడూ మూడోదాని తరవాత ఒకడున్నూ పెద్దవాడు వాళ్లవూళ్ళోనే ఏదో ఉద్యోగం చేస్తున్నాడు'

నేనేమీ మాట్లాడలేదు పీటమీంచి లేచాను వెనక్కి తిరగ్గానే వెంకటేశ్వర్లు మామయ్య కనిపించారు మామూలు ఊసులేవో మాట్లాడుకున్నాం నేననుకున్నదేమీ అతను మాట్లాడలేదు

'ఇంట్లో మగసాయం ఏం లేదురా, లేకపోతే ఊరికెళ్ళవలసినపని చాలా వుంది' అన్నారు నేనేమీ అనలేదు

*　　*　　*

మర్నాడు మధ్యాన్నం మూడయ్యేక మళ్ళా వాళ్ళింటికెళ్ళాను శకుంతల బొమ్మల గదిలో కూర్చుని పువ్వులేవో దండలు గుచ్చుతోంది పక్కన వాళ్ళ పిన్నికూతురు బుట్టలోంచి పువ్వులు వేర్వేరు పోగులుగా పెడుతోంది నేను లోపలికి వెళ్ళబోయాను

'జోళ్ళక్కడ విప్పండి' అంది శకుంతల

ఆజ్ఞ నిర్వర్తించి లోపలికి వెళ్ళాను బొమ్మలకొలువు చాలా బాగానే ఉంది ఆ మాటే చెప్పాను శకుంతలేమీ మాట్లాడలేదు కొంచెం ఒళ్ళుమండింది అవతలికి నడిచాను

నాలుగ్గంటలప్పుడు నేను అక్కణ్ణించి వెళ్ళిపోతూ ఒకసారి బొమ్మలగదిలోకి వెళ్ళాను శకుంతల ఏదో బొమ్మను స్థలం మార్చుతూంది

'నామీద చిరకన్ను వేశావు' అన్నాను నవ్వి కాని లోపల కోపంగానే వుంది, నిజంగా నామీద శకుంతల చిరకన్ను వేసినందుకు—

'అంటే?'

'బొత్తిగా మాట్లాడ్డం మానేశావు'

'ఏం మాట్లాడమంటారూ?'

'అలా వుంది నీకు!'

శకుంతల వెళ్ళిపోతూ 'బాగుంది' అన్నది

నాకు భయంవేసింది మామయ్య నిన్న మా అమ్మ ఇష్టంగురించి అసలు మాట్లాడక పోవడమూ, శకుంతల ఈ విధంగా ప్రవర్తించడమూ శకుంతల ఉత్తరంలో రాసిన వాళ్ళు ఇంకా ఏమేనా నిర్ణయాలు చేశారా అనిపించింది ఎదురుగుండా ఏముంది? భూమి మామూలుగా చదునుగానే ఉందా లేక వంకరగా వుందా? నేను పడిపోతున్నానా?

మర్నాటి ఉదయం నేను బజార్లో తిరుగుతూంటే వెంకటేశ్వర్లు మామయ్య కనుపించి తను ఊరెళుతున్నట్టు చెప్పాడు

'మరి ఇంటిదగ్గిర ఎవరూ లేరు గాబోలు, మగాళ్ళు?'

'అందుకనే, నిన్ను పిల్చాను వొచ్చెయ్యమని భూషణానికి ఉత్తరం రాశాను వాడు రావాలి నేడో రేపోను ఒకవేళ రాకపోతే నువ్వివాళ రాత్రి మా యింట్లో పడుకోవాలి'

'మా అమ్మ యేమంటుందో!'

'భయంలేదు, ఏమీ అనదు మళ్ళా రేపటికి మా వాడే వొచ్చేస్తాడు ఇవాళొక్క రోజే'

'పోనీ మీరే యివాళ వుండి రేపెళ్ళరాదూ?'

'ఆయనుంటే మంగళాడెందుకు? అర్జంటుపనిగాబట్టి — చూడు, నీకు మాత్రం బోధపడదేమిటికీ, శిస్తులు రావలసినవి సరింగా రావడంలేదు దగ్గిర కూచుని హడావిడిచేస్తేగాని యివ్వరు ఇంట్లో చూస్తే దమ్మిడీలేదు ఎక్కడో అప్పుతెచ్చి మీ అత్తకి పదిహేను రూపాయలిచ్చాను, ఇంటి ఖర్చుకని దసరా దశమి నాటికి సరస్వతీదాని మొగుడూ వొస్తారు అంచేత మరి ఆగితే లాభంలేదు ఇవాళ వెళ్ళి ఎల్లుండి సాయంకాలానికల్లా రావాలి'

'ఆఁ హాఁ?'

'ఇంకోటి - పదిహేనురూపాయలిచ్చాను మీ అత్తకి చాల్తాయనుకో, ఒకవేళ పిల్లలు సరదాలో పడి ఏ సినిమాకో అని అడుగుతారు; ఇచ్చేస్తే చాలక పోవచ్చు నువ్వు కొంచెం అలాటిది చూసి నీ దగ్గిరది కొంచెం సర్దుబాటు చెయ్యి, నేను రాగానే యిచ్చేస్తాను - సమయానికి అందకపోతే ఎంత డబ్బుంటే నేం లాభం?'

నేను మాటాడలేదు

'మరొస్తాను ట్రెయినుకి టైమయిపోతూంది'

'ఊఁ'

మామయ్య వెళ్ళిపోయాడు. నేను వెనక్కి వొచ్చేశాను

ఇంటికి వెళ్ళగానే మా పెద్ద చెల్లెలు లక్ష్మి 'అన్నయ్యా నీకోసం శకుంతలొచ్చింది' అంది

'నాకోసమా?'

'అవును వాళ్ళ పిన్ని కూతుర్లిద్దరూ తనూ వొచ్చారూ'

'నాకోస మొచ్చారంటూ నేం?'

'నీకోసమే నన్నయ్యా, వాళ్ళమ్మ పిలిచిందిట'

నాకర్థమైంది మామయ్య నేను బజార్లో కనపడకపోవచ్చునని ఇంటికి కబురంపి రప్పించి చెప్పమన్నాడు కాబోలు

'అవునుగాని చెల్లీ, ఈ మూడురోజుల బట్టీ వాళ్ళింట్లో బొమ్మల కొలువుదగ్గిరికి మిమ్మల్ని పిల్చేరేం?' అన్నాను

'లేదన్నయ్యా, యివాళే పిల్చారు'

'వాళ్ళ కంటికి మనం అవసరం ఉన్నప్పుడు గాని కనపడం చూశావే అమ్మా వాళ్ళ గర్వం?' అన్నాను వొస్తున్న అమ్మతో

'ఏమిటి?'

'వెంకటేశ్వర్లు మామయ్యా వాళ్ళూను నాలుగు రోజులై బొమ్మలకొలువు పెట్టారా వాళ్ళింట్లో, పోనీ మనింట్లో ఆడపిల్లలేరనా, పిలవడం మానేశారు! ఇవాళ వెంకటేశ్వర్లు మామయ్య వూరికెళ్తూ రాత్రి వాళ్ళింట్లో పడుకోడానికి నన్ను పిలవమని ఇంట్లో చెప్తే వాళ్ళ శకుంతలొచ్చి ఆ తోవని వీళ్ళని బొమ్మలకొలువుకి పిల్చిందిట వెళ్ళం మానండే, ఏమిటో చూద్దాం వాళ్ళ గర్వం?' అన్నాను

'నువ్వే రాత్రి పడుకోడానికి వెళ్ళం మానేయ్!' అంది అమ్మ

'అది లాభం లేదులే, వెంకటేశ్వర్లు మామయ్య బజార్లో నాకు కనపడి చెప్పాడు'

'చెప్పినా చెప్పకపోయినా అసలు .' అంది అమ్మ

నాకు ఉడుకుమోత్తనం వొచ్చి 'అలు అలా యేం కాదు' అన్నాను

'అయితే వెంకటేశ్వర్లు మామయ్య ఊళ్ళో లేరూ?' అంది అమ్మ

'లేరు'

'అనుకుంటూనే నిన్నటిదాకా మర్చిపోయి ఇవాళ వెళదామనుకొనేసరికి ఇలా ఐందీ! - మళ్ళా ఎప్పుడొస్తారు?'

'రేపో యెల్లుండో వొస్తారు'

*　　*　　*

శకుంతల నాతో మాట్లాడ్డం బొత్తిగా మానేసింది ఆ వేళ, పడుకోడానికి వెళ్ళిన నాటిరాత్రి అసలు ఊఁ ఆఁ అని అయినా అనలేదు అందువల్ల నాకు కోపం రావడం

(43-వ పేజీ చూడండి)


## నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది మేహము, నిర్కాక, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 10 అ

పి సి ఏ &కంపెని "ఆయుర్వేదసమాజం"

పెరిదేపి - నెల్లూరు జిల్లా

# కుండపెంకులు

(1 వ పేజీ తరువాయి)

మాట అటుంచగా అదివరకటినించే నాలో ఉంటున్న భయం ఎక్కువైంది పోనీ ఏ సంగతి అయినా కనుక్కుందామంటే నాకు శకుంతల ఒంటరిగా కనిపించడం కూడా మానేసింది భరించలేనా అనిపించింది

నాకు డాబాకింది హాల్లో పక్క వేశారు చుట్టూ ఎవ్వరూ లేరు వాళ్లంతా వంటంటి అవతల వరాండాలో పడుకున్నారు నాకు నిద్రపట్టటం లేదు మనసంతా ఏవో గంభీరమైన ఆలోచనల్తో నిండివుంది శకుంతల నన్నెందుకు నిర్లక్ష్యం చేస్తోంది? ఒకవేళ వాళ్ళ పిన్నికూతుళ్ళు ఉండడం మూలాన్ని సిగ్గుపడుతూందేమో? - అలా అయివుండదు నెల రోజులకిందట ఒకసారి శకుంతలకోసం వొచ్చిన వళ్లు మరి రాలేదని నమ్మిక మేమిటి? వొచ్చే, శకుంతలని చేసుకోడాని కిష్టపడే వెళ్లిపోయి వుంటారు అదయిన తర్వాత మరి నాతో మాట్లాడడం, అసలు నాకు ఒంటరిగా కనిపించడం తప్పుగా! అందుచేత రాలేదేమో!

లేకపోతే నిజంగా నామీద అభిమానమే ఉండి, ఎవరూ కొత్తవాళ్ళు కొత్త సంగతుల్ని పుట్టించకుండా వుంటే తాను ఇప్పుడెందుకు ఇక్కడికి రాకూడదు? వొచ్చి క్షమించాలి నా ఈ మన్యప్రవర్తనికి, అని ఎందుకు చెప్పుకోకూడదు?

నిజంగా శకుంతలే నాకు కాకుండా పోతే ఏమౌతుంది? పెళ్లి చేసుకోవడం మానేస్తానా? మానెయ్యలిస్తారా? అది లాభంలేదు ఎవతెనో తెచ్చి అంటగడతారు అప్పుడు జీవితం దుర్భరమౌతుంది

ఇలా మిథ్యలోపడి మనస్థైర్యాన్ని పోగొట్టుకున్నాను మొదట అంతా, తరవాత ఏం జరుగుతుందీ అనే ఆలోచన నన్ను ఎక్కువగా ఆక్రమించుకున్నది అదే చాలసేపు నన్ను కలతపెట్టింది అంగుళో పడి రేపు ఏమిచెయ్యడం అనే విషయంగూర్చి అసలు ఆలోచించడం మానివేశాను

కాని అందుకు కూడా చోట్లు రాకపోలేదు ఉదయాన్నే లేవకుండా పడుకుంటే అత్త లేపినా, కాఫీ యిచ్చేది శకుంతలే అవుతుంది ఎందుకనంటే ఆవిడ వంటింట్లో ఉండాలి గాబట్ట కాని ఇప్పుడు ఆవిడ చెల్లెలికూతుళ్లు వచ్చారుగా మరి! వాళ్లలో ఒకరిచేత పంపనూవచ్చు లేదా అంటే వాళ్ల నేపాయ్యిదగ్గిరుంచి తనే తీసుకరానూవచ్చు ఒకవేళ నాకు అదృష్ట మనేది కాస్తన్నా ఉంటే శకుంతలే తీసుకురావచ్చు. అప్పుడయినా ఏమయినా మాట్లాడవచ్చు అయితే అప్పుడు మరి సరదాకి చోటివ్వక సంగతి అటో ఇటో తేల్చుకోవాలి

ఎప్పుడు నిద్రపట్టిందో నాకు తెలీదు కాని తెలివొచ్చేసరికి అత్త తలుపు తీసి బిందెతో నీళ్లు వీధిలో పెడుతోంది చీకటి ఇంకా పూర్తిగా పోలేదు తేవగానే కూచున్నాను

'ఏం, మీరు కదుగుతున్నారేం?' అన్నాను

'అఁ-? - ఏం లేదు దాసీది ఇవాళ రానని చెప్పకుంది అందుకని'

'నేను వెళ్తున్నానండి'

'అప్పుడేనా కాఫీ తాగి వెళ్లరాదూ?'

'అక్కర్లేదండీ, పోవాలి'

'రాత్రి భూషణం కూడా వొచ్చాడు - ఏం మించిపోయింది-ఎనిమిదయ్యేక వెళుదువుగాని ఉండరాదూ?'

'భూషణం ఒచ్చాడూ?'

'అవును రాత్రి రెండు గంటల పేసింజర్లో వొచ్చాడు అప్పుడు నిన్ను లేపడమెందుకని ఊరుకున్నాం'

'పోన్లెండి పొద్దుట ఎనిమిదింటికి వొస్తే వొస్తాను చెప్పండి భూషణంతో'

'అలాగే నాయినా'

'కోపమొచ్చి వెళ్లిపోయారని కూడా తిరిగిమాస్తునా చెప్తాను' అంది వెనకనించి ఓ గొంతుక శకుంతల!

ఆశ్చర్యంలో మునిగి తేలాను 'కోపమెందుకు?' అన్నాను ఎలాగో

'నువ్వెప్పుడు లేచావే?' అంది అత్త

'ఇప్పుడే లేచేను వీధి తలుపు తీసున్నట్టుం టేను, ఏమిటో అని ఇటొచ్చేను'

'పోన్లే శకుంతలా, లోపల పళ్లతోంపుల్లొకట తెచ్చి ఇద్దూ, తోముకుంటూ పోతను' అన్నాను

శకుంతల వెళ్లింది వెనకనే నేనూ మాట్లాడకండా వెళ్లాను వంటింటిదగ్గిర కిటికీలో బుట్టలోవున్న పుల్లల్లో ఒకటి తీసి ఇస్తూ 'ఇదుగో' అంది శకుంతల

'నిజంగానే నీ మీద కోపమొచ్చింది' అన్నాను

'మరేం చేస్తాం? తమకోక్కపంతైతే? భగ్గున భస్మంచేయండి ఇంకా మాస్తారేం?'

'అంత కోపమూవొచ్చింది చెప్పకేం?'

'అబ్బోయి! ఏమిటి బాబూ మా తప్పు? కాస్త చెప్పండీ, దిద్దుకుంటాం!' అంది శకుంతల నవ్వు మాటలోనే కనపడ్డది

'ఈమారు విడిచిపెట్టి సరిగ్గా మూణ్ణెల్లయింతరవాత గదా మళ్లా వొచ్చాను! నాతో ఒక్కమాట మాట్లాడిన పాపాన పోయావూ?'

"మీతో మాట్లాడ్డం పాపమని ఎవరన్నారు?"

'ఇలా హంసపాదలు పెడితే ఒళ్లు మండుతుంది'

శకుంతల విరగబడి నవ్వింది, 'మిమ్మల్ని ఏమిటనాలో తెలీటం లేదు మీ అంత వెర్రివాళ్లు ఎక్కడా మాశ్లేగు'

'నేనంటేనే నీకు వెర్రి వెకిలీ నవ్వులూను'

అలా అని యివతలి కొచ్చేశాను

'వెళ్తానత్తా భూషణంతో ఎనిమిగింటికల్లా వొస్తానని చెప్పండి ఎక్కడికీ వెళ్ళొద్దనండి" అని గోడ్డుమీద అగుగు పెట్టాను 'అలాగే నాయనా' అన్న ఆవిడ మాట విని సాగాను

దాల్లో నా సంతోషం - ఇంతా అంతా కాదు మళ్లా యిన్నాళ్లకి నాతో శకుంతల నవ్వుతూ మాట్లాడింది కొత్తశకుంతల కాదు కాని ఏమిటో గూరాల్నించొచ్చి కలుసుకున్నగాని ఫలితమేమో కొత్తదనమే తట్టంది పైగా ఈ మూడు రోజులబట్టే మరేదో కొత్తవుత్సాహం కనపడుతోంది ఒక్కసారిగా రాత్రి పట్టుకున్న భయాలన్నీ వొదిలాయి

ఎనిమిదిగంటలకి తప్పకుండా రావలి భూషణం కూడా వున్నాడా, పేకాట వేస్తే వెయ్యవచ్చు శకుంతల కూడా ఆడవచ్చు నాలుగో పార్టీ వాళ్లపిన్ని కూతురెవరో ఉండవచ్చు

*  *  *

మహా నవమినాటివరకూ రోజంటే మామూలు రోజు కాకుండా ఏదో ప్రత్యేకత వున్నట్టు గడిచిపోయాయి ప్రతీ సాయింకాలమూ అదవాళ్లూ హడావిడీ పగలుకూడా ఈ హడావిడి ఏంతగ్గలేగు శకుంతల రోజుకొక రీతిగా శుభ్రంగా తయారవుతూ, లోపల ఉన్న అందమంతా చిమ్మినట్టు చేసుకుంది నాకు పగలూ రాత్రీ ఆ సుందరరూపం కళ్లకు కట్టినట్టయి ఎంతో సుఖప్రదమైన ఆలోచనలు కలిగేవి నేను మిధ్యతో రాజీపడి ఏమో పోగొట్టుకుంటే అది నా తప్పు గాదు దాన్ని నేను నష్టం కింద జమాకట్టను ఎంగుకనంటే గాలిమేడలు కట్టడంలో కూడా ఒక సంతోషాన్ని మాశాను నేను గాలిమేడలు కట్టడంలో ఒక అఖండమైన భావ దిగ్విజయం ఉంది శరీరానికి కాని మనసుకి కాని విజయం కలిగితే నాకు సంతోషమే

నవమినాడు వెంకటేశ్వర్లుమామయ్య

కూతుర్నీ అల్లుణ్ణీ తీసుకువచ్చాడు రాత్రి వస్తున్నామని ముందే టెలిగ్రామివ్వడంవల్ల అత్త కూతురూఅల్లుళ్లకోసమయితే నేం, పండగ ప్రాధాన్యంవల్లనయితే నేం - రెండు నమ్మకమైన పిండివంటలు చేసింది నేనక్కడ భోజనం చేయకపోయినా వాళ్లు చేస్తున్నప్పుడు పక్కనే ఉన్నాను. సంభాషణల్లో ఎంతో మాధుర్యం దొర్లింది తిరిగి వచ్చేసేటప్పుడు వెంకటేశ్వర్లు మామయ్యను ఆయన అల్లుడు నన్నుగురించి అడగటమూ, మామయ్య నన్ను 'వీడు మా అమ్మాయి ఫయాన్సు అంతా వాళ్ల ఇండి ఎమ్మ వాలిటేయే' అని చెప్పి బుజం తట్టేసరికి ఎంతో హాయి కలిగింది జీవితంలో ఇంతకన్న మధురమైన ఘట్టాలు రేపు ఉన్నాయని తెలియగానే వాటికోసం ఎంతో ఆశ, ఏమిటో తృప్తి పొందాను అప్పుడే తిరిగి, పునాది వేసిన నా శకుంతలతో వివాహంపై నమ్మకానికి సిమెంటు గోడ లేచింది ఎంత పెద్ద సౌధమో ఎన్ని గదులలో ఏరకపు సౌందర్యమో నాకే అప్పుడు తెలీదు

* * * *

దశమినాడు ఉదయాన్నే మా యింటి ముంగు జట్కా ఆగింది వెంకటేశ్వర్లు మామయ్య అల్లుడూ సరస్వతి, వాళ్ల చిన్నకూతుర్లిద్దరు, నాగభూషణమ్మ దిగారు నేను వీధిగదిలోంచి చూసి సావిట్లోకొచ్చి తలుపులు తీశాను నోటంట మాటమాత్రం రాలేదు

"ఏమిరా!" అన్నాడు వెంకటేశ్వర్లు మామయ్య అధికారంగా

"ఏం లేదు"

"ఉన్నారా, మీ అమ్మావాళ్లూ?"

లోపలికి ఒక్కొక్కరే వచ్చారు

"అత్తా యివాళ మాయింటికి భోజనానికి!" అంటూ సరస్వతి లోపలికొస్తూ, "అయ్యో అదెప్పుడు?" అంది దిగులుగా, నవ్వుతూ

"పొద్దుటే నమ్మా -" అంది అమ్మ

"సరిగ్గా పండుగపూటే వేళయిందీ అమ్మా?" అని లోపలికి వెళ్లింది సరస్వతి వెనకాలే ఆడపిల్లలిద్దరూ వెళ్లారు

"ఇవాళ మీరూ పిల్లలూ మాయింటికి భోజనానికి!" అన్నాడు వెంకటేశ్వర్లు మామయ్య కూచుంటూ

అమ్మ నవ్వింది "మీదయ!" అంది

"తప్పకుండా రావాలి ఈ నియోగం పనికిరాదు ఏమిరోయి బాబూ! బోధపడ్డాదా?" అన్నాడు మామయ్య మళ్ళీ

"మీ యింట్లో భోజనం మేమెన్నడూ ఎరగమా ఏమిటి?" అన్నది అమ్మ

"ఎప్పుడూ ఎరిగినదానికీ దీనికీ భేదం వుంది ఇవాళ పండగ మా ఆనవాయితీ ప్రకారం బోలెడుంది అంచేత ముఖ్యులు మీరుగాబట్టి ముందుగుండా మీ యింటికొచ్చాం"

అమ్మ మళ్ళా ఓ పెదనవ్వు నవ్వింది "సరే బాగానే వుంది అదుగో మీ కాబోయే అల్లుడు - వాణ్ణి తీసుకుపోండి" అంది

"వాడెలాగా మా యింటివాడే ఇవాళ గాదు, పదేళ్లబట్టీ వాడు మావాడే వాడు రావడం లెక్కగాదు - మీరు రావాలి"

"మాస్తానే అడుగుతారేం అన్నగారూ!"

"దానికేం, ఫరవాలేదు!"

'అబ్బే, నేను రాలేను సుమండీ - కావలిస్తే పిల్లల్ని పంపిస్తాను"

"ఏరీ, వాళ్లందరూ ఏరీ, దాంకున్నట్టు- ఒసే లక్ష్మీ, సూర్యకాంతమూ, బాబ్జీ, రండర్రా యిలా, అందరూను! దాంకున్నారా యేమిటందరూను?" అని కేక పెట్టాడు మామయ్య

సరస్వతీ, వాళ్ల చిన్నకూతుర్లూ, ఆ వెనక మా చెల్లెళ్లిద్దరూ తమ్ముడూ వొచ్చారు

"ఎక్కడున్నార్రా మీరంతా?" అన్నాడు మామయ్య

"ఇక్కడే" అని నవక్క చూపించింది సూర్యకాంతం

"రాంగానే మీ అత్తతో మాట్లాడకండా అటు వెళిపోయావేమే నువ్వూ?- నిన్నే సరస్వతీ!"

"మాట్లాడేన్నాన్నా!"

"ఏం మాట్లాడావు? నువ్వెప్పుడొచ్చావో చెప్పావూ ఆవిడకి?"

"నిన్న సాయంత్రంట మావాడు చెప్పాడు"

"సరి ఈ గూఢచారికెవ్వర్రా ఇక్కడున్నాడూ? అయినా వాడికి తెలీనివి కొన్ని వుంటాయి తెలిసినవి కొన్ని వుంటాయి కొత్త మంచీ చెడ్డా మాట్లాడాలి గాని అటు పోవాలా?"

"దానికేం తెలుస్తుంది ఇంకా పిల్లేగద!" అంది అమ్మ

"ఆఁ, పిల్ల! ఇంకా ఎప్పుడు తెలుస్తాయి?"

"బాగుంది" అంది అమ్మ

"ఒసే పిల్లలూ, లక్ష్మీ, సూర్యకాంతం, ఒరే బాబూ, బాబ్జీ, మీ ర్నలుగురూ రావాలి భోజనానికి మీ అమ్మగారు రానంటున్నారు - ఆవిణ్ణికూడా తీసుకు రావాలి ఇవాళ విజయదశమి - గొప్ప పండుగ, తెలుసునా?"

"అవును" అన్నాడు బాబ్జీ

"ఆఁ అంచేత మీ అమ్మగారూ, మీరూ అందరూ రావాలి"

"చచ్చేను" అంది అమ్మ

"ఇంతట్లోనే?" అన్నాడు మామయ్య

"వాళ్లకి బొట్లు పెట్టావే?" అన్నాడు సరస్వతి భర్త

"పెట్టాను నాపిలుపక్కడే అయింది"

"ఒరే అబ్బాయిలూ, మళ్లా చెప్తున్నాను మీకు బొట్లుపెట్టం - పోనీ అమ్మాయీ వాళ్లిద్దరికీకూడా పెట్టవే! లేకపోతే రారో యేమిటోను!"

సరస్వతి నా వేపు చూచి నవ్వింది నేనూ నవ్వాను అందరూ నవ్వారు

"వీళ్ళని చూశారా అమ్మా, మా మరదలుగారి పిల్లలు, రెండో అమ్మాయీ మూడో అమ్మాయిన్నూ ఈమాటుకి వీళ్లని సొంతంగా మీ కోడలు ఉత్తరంరాసి తెప్పించుకుంది మరి ఇతను మా అల్లుడు ఆది నా కూతురూ మనవడున్నూ" అన్నాడు వెంకటేశ్వర్లు మామయ్య నవ్వి

'అంటే? ఓహోహో, బావుంది మంచి అదృష్టమే ఇంకేం, నేతిమీద రొట్టె రొట్టెమీద నెయ్యిన్నూ!' అంది అమ్మ

నా కర్థమైంది కానట్టే వుండిపోయాను ఒక్క నిమిషం నిశ్శబ్దంగా గడిచింది

'పదండమ్మా యింక! ఇంకా సోమనాథంగారిల్లూ కృష్ణమూర్తిపంతులుగారిల్లూ చాలా దూరం పోవాలి" అన్నాడు మామయ్య

'అప్పుడేనా? కూచోండి, కాఫీ తాగి వెళుదురు గాని!' అంది లక్ష్మి

'తాగే వొచ్చాం ఇంకా అరగంటైనా కాలేదు'

'వాళ్లింటికెళ్తే ఇప్పుడే తాగొచ్చామన్నా ఊరుకోరు ఇవాళ నేనూ ఊరుకోను తాగవలసిందే'

'అలాగేలే' అని లేచాడు మామయ్య

అందరూ వెళ్లేందుకు ప్రయత్నంచేశారు

'నువ్వు మాతో రారా బాబూ, పనుంది'

'ఎందుకూ?' అన్నాను

'పనుంది పద అమ్మా, వీణ్ణి తీసికెళతాం'

'ఆఁ, మీ యిష్టం!'

అందరూ 'వెళ్తా'నని క్యూలో చెప్పారు నేను సైకిలు తీసుకు వీధిలోకొచ్చేలోగా అందరూ జట్కాలో ఎక్కికూచున్నారు అప్పుడు సాగిపోయాం

* * *

భోజనానికి మా యింట్లోంచి నే

నొక్కిణ్ని వచ్చాను అమ్మ నేను రెండోసారి ఇంటికొచ్చేసరికి వాళ్లెవర్నీ పంపించను; నువు కావలిస్తే వెళ్లిరా — అని చెప్పేసింది వెంకటేశ్వర్లు మామయ్య మిత్రు లెవరో, వాళ్లు ఒకళ్లు ఊళ్లో లేరుట, మరొకళ్లు పండక్కి తమ అల్లుడూ కూతురూ పిల్లలూ నిండుగా ఉన్నందువల్ల నే అభ్యంతరం ఏదో చెప్పరావడం మానుకున్నారు మొత్తానికి నాకు తెలియని పరాయివాళ్లెవరూ లేరు, నన్ను బాగా తెలిసిన మా వాళ్లే లేరు

పొద్దుట్నించీ గొప్ప ఉత్సాహంగా వుంది అతిసున్నితంగా మర్యాదలూ మంచి మాటలూ ఇంటిదగ్గర అయినాయి ఎలవడాలు అయి ఇంటికి తిరిగొచ్చేక మగాళ్లం నలుగురం పేకాట వేశాం కాని పని బద్ధకం కలిగీ పనిలో అవసరం లేని ఆడవాళ్లు మా చుట్టూనే ఉన్నారు శకుంతల మామయ్యదగ్గిర కూచుంది అంటే నా పార్టీ అన్నమాట ఒకరికొకరం భరోసా యిచ్చుకుంటూ, గెలిచినప్పుడు సంతోషిస్తూ ఓడినప్పుడు కలిసి విచారిస్తూ అన్నిరకాల భావాలూ పంచుకున్నాం జీవితమంటే ఇలాగే ఉండాలికదా జీవితాంతం వరకూ ఇలాగే ఉండుగాక, అని ఆశించి తృప్తపడ్డాను

భోజనాలకూడా కూటం అంతా విశాలంగా అలాగే కూచున్నాం ఒక్క ముగ్గురు పెద ఆడవాళ్లు — అత్త సరస్వతీ, వాళ్లే ఎన్నిగారి పెదకూతురు సీతమ్మాను, వాళ్లు తప్ప మిగిలిన వాళ్లందరం కూచున్నాం భూషణం నా పక్కని కూచున్నాడు వొచ్చిన పదార్థాన్నల్లా 'ఇదుగో ఇక్కడ' అంటూ చెయ్యి నా విస్తర్లోకి చూపించడం దాంతో నానుంచో మా వరినుంచో ఒక నవ్వొచ్చే మాట పడడం అంతా గొల్లున నవ్వుకోడం ఇక్కడ నవ్వవలసిన ఆగత్యం లేకపోయినా లోపల అందరూ సరదాగా ఉన్నారు గాబట్టి అతి చిన్న హాస్యోక్తికి కూడా అందరూ నవ్వేయడం పరిపాటి అయింది మొత్తంమీద పన్నెండింటికి కూచున్నవాళ్లం పూర్తిగా లేచేసరికి పావు తక్కువ వొంటిగంట అయింది

భోజనాలయ్యాక అందరం గంభీరమైన మాటల్లో పడ్డాం ఇందులో ఆడవాళ్లు లేరు ఆయాసంగా వుండి మామయ్య వాలుకుర్చీలోను, అల్లుడు మంచంమీద పరుపుకి చేరబడి సగం పడుకునీ భూషణం అరవ్ సైమీదా నేను ఆ పక్కనున్న టేబిలు మీదా ఉన్నాం ఈ మాటలు మమ్మల్ని గురించే — చాలవరకు అప్పుడప్పుడు రాజకీయాల గురించీ సినిమాల గురించీ ఇంకా కొన్ని వింతవిషయాల గురించీ మాట్లాడక పోలేదు కాని చాలవరకూ మా గురించే ఇందులో చదువు గురించి నన్నూ, పెళ్లి గురించి భూషణాన్నీ, ఉద్యోగం గురించి వాళ్లి బావగార్నీ మిగతా ముగ్గురం అడిగాం, తెలుసుకున్నాం — కొనేపు నిశ్శబ్దంగా ఉన్న తరవాత మామయ్యా అల్లుడూ ఎలిస్తే పలకలేదు నిద్రపోయారని నిశ్చయించుకుని మేం అక్కణ్ణించి ఇంకో చోటికి పోయాం

వంటింటి అవతల వరండాలో అత్త మంచం వేసుకుని తలవాల్చింది శకుంతల కిందన ఉల్లిపాయలు ఒలుస్తోంది మేం వెళ్లేసరికి అత్త లేచి 'ఏమిటో! దీ నొక్కర్తివల్లా ఏమవుతుంది?' అన్నది కిందికి దిగి గదిలోకి వెళ్లి పొయ్యి అంటించి 'ఒసే శకుంతలా సామానగదిలో కెళ్లి శనగపిండి డబ్బా, నేతిజాడీ పట్టుకురా!' అంది

శకు తల లేచింది వెళ్లింది

'ఏమిటండోయి మధ్యాన్నం ఫలహారాలు?' అన్నాను మంచంమీద కూచుని, పడుకుంటూ

భూషణం పక్కని కూచున్నాడు

'ఏం గావాలి నీకు?'

'నా కొక్కవల్సిని వెలా వొస్తాయి? మీరిచ్చినవే పుచ్చుకుంటాం!' అన్నాన కించిత్ సార్థకంగా నవ్వి

'మేమిచ్చినవి పుచ్చుకునేటంత నెమ్మదస్తులా నాయనా, అల్లుళ్ళు? వాళ్ళదే పైచెయ్యంతారు!' అంది అత్త నవ్వుతూ

'ఇంతకీ ఏం చేస్తున్నారు? శనగపిండీ నెయ్యీ ఉల్లిపాయలూ చూస్తే పకోడీల్లా కనపడుతోంది కాని నేతో వేచుతే మామయ్య ఎప్పటంతా అమ్ముకోవాల్సొస్తుందేమో!'

'అక్కర్లేదురా బాబూ నీ నేతిపకోడీల్ని నిన్నూ మింగినంత ఉందక్కడ' అన్నాడు నాగభూషణం

'అయితే మేం అదృష్టవంతులమే'

'మీకేం నాయినా, బంగారుబచ్చులు!'

శకుంతల వచ్చింది డబ్బా, జాడీ కిందపెట్టి 'ఊఁ' అంది

'మాడూ ఆ పంచదార పళ్ళెం కొంత చీమలు పట్టినట్లుంది డాబామీదికి పట్టికెళ్ళి ఉంచు, ఎండ వేగేసరికి తయారౌతుంది'

'ఆఁ యిప్పుడు తెలిసింది ఏంచేస్తున్నారో!'

'ఏం చేస్తున్నాం?' అంది శకుంతల

'మైసూరుపాకు'

'కమలా ఈ పంచదార కొంత ఎండలో పెట్టిరావే డాబామీద!' అంది శకుంతల అప్పుడే వొస్తున్న వాళ్ళ పిన్నిగారి నాలుగో కూతురుతో

'అదుగో! నీకు నేన్చెప్తే నువ్వింకో హాళ్ళకి చెప్తావ్? ఏమిటా పెంకితనం? ఇంత బద్ధకమైతే ఎలా పనికొస్తావ్?' అంది అత్త శకుంతల లేమీ మాట్లాడలేదు కమల పంచదార పట్టుకుని డాబాపైకి వెళ్ళింది


'పిల్లలంతా చాలా మంచివాళ్లనుమా బాబూ! ఒక్కళ్ళకీ అతిశయం అన్నది లేదు వాళ్లమ్మమాత్రం? అంతా యింతా ఓర్పుగాదు' అన్నది అత్త

'పిళ్ళమ్మగారు మీ చెల్లెలంటారా, చూస్తే మీ సరస్వతికన్న వాళ్ళ సీతమ్మ పెద్దదిలా కనిపిస్తుంది!' అన్నాను

'నాకన్నా పిళ్ళమ్మ ఏణ్ణర్థమే చిన్న అదీగాక సరస్వతికన్నా ముందు పిల్ల పుట్టిపోయింది నాయనా!'

'ఓహో అలాగా!'

## వివాహము



వరుడు

చి వేలూరి లక్ష్మీనరసింహ వెంకట్రామయ్య

(శ్రీ వేలూరి వెంకట్రామయ్యగారి పౌత్రుడు శ్రీ పూర్ణ సత్యనారాయణమూర్తిగారి జ్యేష్ఠపుత్రుడు)

వధువు

చి సౌ వేంకట నాగ ఆదిలక్ష్మీ కామేశ్వరి

(శ్రీ సోమిన కామేశ్వరరావుగారి దౌహిత్రి పురాణం శ్రీరామచంద్రమూర్తిగారి కుమార్తె)

వీరి వివాహము 1951 జూన్ 22వ తేదీ రాత్రి గం 2 28 లకు రాజమండ్రిలో జరిగెను

'అత్త లోపలికి శనగపిండీ తెయ్యాల పట్టుకుపోతూ' ఈ వుల్లిపాయలు ఒలవడం అవగానే కత్తిపీట తెచ్చి చెక్కు తరగాలి చెయ్యగలవా?' అంది శకుంతలతో

'చెయ్యగలనమ్మా! అంత చాదస్తం దేనికి? పది పోగ్రాట్లు చెప్పావు' అంది శకుంతల

'జీవితం జీవించగలిగినవాడికి ఎంతో సుఖంగా ఎళిపోతుందిసుమా!' అన్నాను లోపలి తృప్తి, తెచ్చుకున్న డంబమూ నన్నలా మాట్లాడించాయి

'ఏమో! నాకుమాత్రం దుర్భరంగా ఉంది' అన్నాడు భూషణం

'నువ్వప్పుడూ నిర్వేదంతో ఉండి వేదంతం చెప్పే పెద్దమనిషివే!' అన్నాను

'వేదాంతం కాకపోతే మరేముస్తుంది ర, నిన్న ఉన్నది ఇవాళ లేకపోతేను! ఇలాంటి సంతోషసమయంలో అది ఉంటే ఎంత శోభస్కరంగా ఉండును!' అన్నాడు భూషణం

'ఇదిగాకపోతే ఇంకో వంద శుభసమయాలొస్తాయి పెద్దపండుగలోగా నీకు మళ్లా పెళ్లిచెయ్యకపోతామా, మేమందరం కలిసి!' అన్నాను

'నేను మరి పెళ్లాండల్చుకోలేదులే' అని ఇంగ్లీషులో చెప్పాడు, వాళ్ళమ్మకి అర్థమైపోతుందని భయంవల్లనా అనిపించింది

శకుంతల అదోలా చూసింది

'ఏన్నారండీ అత్తా?' అన్నాను.

'ఒకే-చెప్పొద్దు'

'ఏమిటి నాయనా?'

'భూషణం మరి పెళ్ళిచేసుకోట్ట!'

అత్త నవ్వింది 'అందరూ అలా అన్నవాళ్ళే నాయనా, మొదట్లో!' అంది

'బాగా చెప్పారు! కాని నే నెప్పుడూ అలా అన్లేదుసుమండీ!'

"నువ్వూ అన్నావు చిన్నతనంలో జ్ఞాపకం తెచ్చుకో' అన్నాడు భూషణం

'చిన్నప్పుడంటే లెఖ్ఖేమిటి?'

'చిన్నప్పుడన్నవే లెక్క' అంది శకుంతల

'నీదయ! నువ్వే అలా అంటే ఇంకేం చెప్పనూ?' అన్నాను

'చిన్నప్పుడో యెప్పుడో అసలనలేదని నువ్వన్నావు ఎప్పుడో ఓసారైనా అన్నావని రుజువుచేశాను' అన్నాడు భూషణం

ముగ్గురం నవ్వుకున్నాం

కాసేపు గడిచేసరికి శకుంతల ఉల్లిపాయలు ఒలవడం అయింది 'అమ్మా, అయిందే!' అంది

"అయిందా? అయితే కుంపటి ఇలా తీసుకురా, నిప్పు వేస్తాను అంది మీద నూని పెట్టి నువ్వు ఉల్లిపాయల్ని చాకు పెట్టి తరగాలి ఈలోగా నూని మరుగుతూంటుంది పిండిలో ఉల్లిచెక్కు పోసి కలిపి వేసేగువుగాని ఏం? చెయ్యగలవా లేకపోతే సీతమ్మనో సరస్వతినో పిలవమన్నావా?'

'అక్కర్లేదమ్మా - చేస్తాను' అని లేచింది శకుంతల

'ప్రతీమాటూ వాళ్లే చేస్తే మరి ఇది నేర్చుకోనడమెలాగ?' అన్నాడు భూషణం

'అది కాదు తగలడతాయో ఏమిటో అని'

'ఎలాగా మొదటిమాటూ రెండో మాటూ తగలడాలి!' అన్నాను

'ఒకళ్లిద్దర్ని చంపితేనే గాని డాక్టరు కానట్టు' అన్నాడు భూషణం

శకుంతల బొగ్గుల కొట్లోంచి బొగ్గుల్ని పోసి కుంపటిని వంటింట్లోకి తెచ్చింది 'ఆ డాబా మీద పంచదారతే ఈపాటికి చీమలు పోయుంటాయి!' అంది అత్త శకుంతల డాబా వేపు వెళ్లింది

భూషణం లేచి వంటింటి దగ్గిరకెళ్లి 'అమ్మా నాకు ముందర కాఫీ కావాలే!' అన్నాడు

"ఎలా అవుతుంది నాయినా, పొయ్యిమీద మైసూరుపాకు అవాలి కుంపటమీద పకోడీలు కావాలి ఇంకెక్కడ చెయ్యమంటావు? నీకు ఓపికవుంటే నువ్వు వెలిగించుకో లేదూ అంటే హోటేలు కెళ్లి తాగిరా'

'ఆలస్యమైపోతుందమ్మా!'

'మరి నేను మాత్రం ఏం చెయ్యగల్ను? ఇక్కడయినా సిద్ధంగా లేదుగద! నీళ్లు మరగబెట్టాలి ఈలోగా నువ్వు వెళ్లే రాగలవు'

'సైకిలుంది వెళ్లిరారా! అన్నాను

వాడు మొహం కడుక్కుందికని కాబోలు, పెరట్లోకి వెళ్లాడు

శకుంతల పంచదారపళ్లెం కుడిచేత్తో పట్టుకొని ఎడం చెయ్యి ఊపుకుంటూ వొస్తూంది నాదగ్గిరకి రాగానే ఆ ఖాళీగా వున్న చెయ్యి పట్టుకున్నాను

'ఊఁహుఁ!' అంది. కోపమూ కాదు సిగ్గూ కాదు

పళ్లెంలో రెండో చెయ్యి పెట్టి కొస్త తీసుకుని దాని చెయ్యి వొదిలేశాను శకుంతల 'అబ్బబ్బా - మరీ చిన్నతనంగా వుందే!' అని వెళ్లిపోయింది

'ఏమిటే?' అంది అత్త

'పంచదార తెస్తుంటేనూ, తీసుకుంటున్నారు!'

'ఎందుకూ?'

'తిండానికి!'

'పోనీ తీసుకోనీ, తినడానికే గద!' ఇదుగో కుంపటి నిప్పయింది వేగం కానీ నూని మరిగేలోగా ఉల్లిపాయలు చెక్కు తరగాలి'

'నూని దేంట్లో పెట్టమన్నావు? మాకుడు పొయ్యెక్కింది!'

'చిన్న మూకుడుదుగో తే, యిత్తడిదీ!'

'నూని నే నెయ్యను మూకుట్లో'

'మరేం తఖరా లేదు వేసీ'

గుసగుసల్లో నాకు వినిపించకుండా ఏమిటో అంది శకుంతల

'ఛీ మరీ యింత భయం భక్తీ లేకుండా పోతోందేం?' అంది అత్త

'ఉత్తినే సరదాకన్నాను పోనీ నువ్వే సేయ్'

'ఏమంటుంది?' అన్నాను గది దగ్గిరకొచ్చి

'నూని నీచేత వేయించమంటుంది!'

'ఏం, నే నలాంటివాణ్ణనుకుందా?' అన్నాను

భూషణం వచ్చాడు

'పదరా బాబూ, కాఫీతాగి వొద్దాం!'

'నేను కూడా యెందుకు నువ్వెళ్లిరారా!'

'ఒక్కణ్ణీ వెళ్ళలేకే! పద మరేం ఫరవాలేదులే మొహం కడుక్కుంటావా?'

'అక్కర్లేదు పద!' (ఇంకావుంది)

గనోక్వెల్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి.

నపుంసకత్వము: నరములబలహీనత చేతనూ కామేచ్ఛ, దాంపత్య సుఖానందం లేక దుర్భర జీవితంతో కృంగిపోవుచున్నవారికి నూతన దాంపత్య సుఖానందాన్నిస్తుంది లిమ్డా ఆయిల్ (పైపూతకు మాత్రమే) వృద్ధులు కూడా వాడవచ్చును చిన్నబుడ్డి రూ 3-8-0, పెద్దది 5-8-0, పోస్టు ఖర్చులు 0-14-0
ది ఫోటో ఏజన్సీ, 26, బీటు జి టి. మద్రాసు 1

## సీరియల్:

పెద్దకథ:

# కుండపెంకులు

శ్రీ భమిడిపాటి రామగోపాలం

(గతసంచిక తరువాయి)

నాలుగ్గంటలైంది తిరిగి తిరిగివచ్చాం అప్పటికి మామయ్యా అల్లుడూ ఎటో వెళ్ళిపోయారు ఆలస్యంగా వచ్చినందుకు అత్త కొంచెం కేకలేసింది మైసూరుపాకయితే చల్లారదు గాని పకోడీ చల్లారవా అన్నది కాఫీ తిరిగి వెచ్చబెట్టాలి మీకోసం' అంది

'ఎందుకు కేకలేస్తావు – నీ కిష్టముంటే పెట్టు లేకపోతే మానేయ్' అన్నాడు భూషణం

'ఇష్టం ఉండదు మరి ఎలా వుంటుందీ?' అని విసుక్కొని 'కూచోండలాగ!' అంది

ఇద్దరం కూచుని మాట్లాడకుండా ఫలహారం చేశాం నేను ఆశించిన ఉత్సాహమూ, అధిక ప్రసంగమూ, నవ్వులూ, అన్నీ బూడిదలో కలిసిపోయాయి

తినగానే భూషణం 'నువ్వు హాల్లో కూచోరా, ఇప్పుడే వొస్తాను!' అని పెరట్లోకెళ్లాడు

నేను ఇటొచ్చాను శకుంతల బొమ్మల గదిలోకి ఇవతల గదిలోంచి వెళ్తోంది అప్పటి సొగసు శకుంతలలో నే నెన్నడూ చూడలేదు పోయిందేముందని దగ్గిరికి వెళ్లాను

గదిలో వాళ్ల పిన్నికూతుళ్లిద్దరున్నారు బొమ్మలు సర్దుతోంది శకుంతల లేత ఆకుపచ్చరంగు జార్జెట్ చీర కట్టింది దూరంనించే, నాకు పరిచయం ఉంది గాబట్టి ప్రెసిడెంట్ హేరాయిలు వాసనను గుర్తుపట్టాను కాని – ఈవిధంగా ఇదివరకెంగుకులేదు శకుంతల? ఎన్నిమాట్లు ఆ జార్జెట్‌లో నేను చూశాను? కాని ఇంత సౌందర్యం వుందా ఎన్నడైనా? ఇన్నాళ్లూ ఈ సౌందర్యాన్ని ఎక్కడ దాచింది? అంతకన్న ఎక్కువసేపు చూడలేదు ఏం తోచక డాబా ఎక్కిపోయాను షేడ్ కింద నుంచుని కిందికి చూస్తున్నాను, శకుంతల మళ్లా కిందివాకిట్లో కొస్తే కనపడేటట్టు

'శకుంతలా!' అని అత్త కేక వేసింది

వాకిలి మధ్యనించి వంటింటివేపు వస్తూండగా చూశాను ఇంత అందంగా వున్నావని శకుంతలతో ఎలా చెప్పను?

'నీళ్లు పోసుకుని ఆ బట్టలు అలాగే వొదిలెయ్యాలి గాబోలు పిల్లి ఆరేసిరా!' అంది అత్త కటువుగా

'శకుంతల డాబామీదికి రావాలి బట్ట ఆరవెయ్యడానికి

నిజంగానే వొస్తోంది

అదుగో వొచ్చేసింది నేను లేననుకుని కాబోలు, ఆ కూనిరాగం!—అబ్బ, ఏమిటా భావం!

'ఇదుగో, శకుంతలా, ' అన్నాను తడబడి

'ఎందుకూ?'

'ఇవాళ అచ్చు లక్ష్మీదేవిగా ఉన్నావు – లక్ష్మీదేవి సౌందర్యానికి మంచి ఉపమానం కాదు రతీదేవిలా ఉన్నావు!'

'ఉంటే ఉన్నానులెండి మీరు కిందకి పదండి బాగుండదు'

'బాగుండకేం?' అంటూనే కిందకి వెళ్లబోయాను

డాబామెట్లు ఒకచోట వంక తిరిగాయి అక్కడ ఆగాను

శకుంతల వొస్తున్న చప్పుడయింది; వెనకనే వొచ్చింది

దగ్గిరికి రాగానే ఛటుక్కున నడుముకి నా రెండు చేతులా చుట్టాను విడిపించుకోడానికి ప్రయత్నిస్తోంది ఈలోగా నేను 'ఇంతందంగా వున్నప్పుడు కాకపోతే మరెప్పుడు?' అంటూ బుగ్గను వేటాడి రెండు ముద్దులు పెట్టుకున్నాను గుండెకు గుండె పూర్తి బలంతో హత్తుకున్నాను. ఎడమ బుగ్గమీద మరొక ముద్దు పెడుతూండగానే 'ఛీ' అంది, దిగులేసి వొదిలేశాను

అంతకన్న దిగులుగా శకుంతల కిందికి పోయింది

ఏం చేస్తుందో చూద్దామని అయినా వెనకనే వెళ్లడానికి పీకలేకొచ్చింది సిగ్గువేసి అక్కడే వుండిపోయాను కారణం మనస్తత్వవేత్తలకు తెలుసు

రెండు నిమిషాలు గడిచేలోగా నేను కిందకి వొచ్చాను భూషణం పెరట్లోంచొచ్చి "నువ్వొస్తావురా?" అన్నాడు

"ఎక్కడికి?"

"కృష్ణమూర్తిగారింటికి పొద్దున్న వెళ్లాం–అక్కడికి!"

"నే రాను ఇంటికి పోతాను" అన్నాను

ఇటొచ్చి నాకు కనపడినచోటల్లా తొంగితొంగి చూశాను కాని శకుంతల కనపడలేదు సైకిలు తీసుకు వీధిగుమ్మంలో పెట్టాను మరి లోపలి కెళ్లడానికి మనస్కరించక సాగాను

కిళ్లీదుకాణందాకా వెళ్లి కిళ్లీ తీసుకుని నములుతూ మళ్లా ఇటొచ్చాను వెంకటేశ్వర్లు మామయ్య మరదలుగారి కూతుళ్లు నలుగురూ, భూషణమూ, సరస్వతీ కనపడ్డారు శకుంతల లేదు అంటే, ఇంట్లో నే ఉందా?

వాళ్లని తప్పించుకుని చుట్టూ తిరిగి వాళ్లింటికి వెళ్లాను తలుపు కొట్టగానే అత్త తీసింది

"వాళ్లందరూ ఎక్కడికో వెళ్లేరు నాయినా, కూచో–చూసేవా యీ సంగతి? శకుంతల, వాళ్లతో వెళతానని ఎంతో ముచ్చటపడి యింతా ముస్తాబై తీరా బయల్దేరే వేళకు తలనొప్పంటూ మూలుగుతూ పడుకుంది!" అంది అత్త

శకుంతలకు కోపం వస్తుందని నేను అను

---

కాపు ఎన్నిరెట్లు మంచివాడు? ఒక పక్షంలో మనిషి చెప్పే సర్వంవిని తిరువాత కదా ఏంచెయ్యాలో చెప్పాలి న్యాయమూర్తి? అలాంటప్పుడు ప్రతి ఫలాపేక్ష ఉన్న న్యాయమూర్తై ఉండి నేనుచెప్పేది వినుపించుకోకుండా తనకు చెబితే తన తోకకు చెబుతాడేమిటి?" అనుకుంటూనే బల్లమీదనుంచి లేచి చేపుడు కర్రపట్టుకొని వెళ్లిపోయాడు "దావా నెగ్గినవాడు లోపల, పోయినవాడు బయట, ఏడుస్తారు" ఇంకా యిలాంటి వెన్నో దావా, ప్లీడరు న్యాయాలకు వ్యతిరిక్తంగా ఉండేవి జ్ఞప్తికి తెచ్చుకొని నారాయణరావుగారి పొలంమీద పెట్టదలచుకొన్న పెట్టుబడిని మరో భూభాగానికి తరలించ నిశ్చయించుకున్నాడు ★

కున్నాను కాని దాని చాటున ఇంత ముఖ్యమైన పన్లు మానుకుంటుందని ఊహించలేకపోయాను ఒక్కసారి భయం వేసింది

గదిలో మంచంమీద పడుకుంది తలకు తెల్లటి గుడ్డ చుట్టుకుంది ఏదీ, జార్జెట్టేదీ? ఆ గులాబీరంగు రవికేదీ? ఆ ఉత్సాహమేదీ?

ఈజీచైర్‌లో కూచుని జర్నలు ఒకటి తిరగవేస్తున్నాను "వళిపోతే మాత్రం చెప్పనాయనా!" అని ఆవిడ వెనకింట్లోకి వెళ్ళింది

ఆవిడా అటు వెళ్ళింది నేను శకుంతలగదిలోకి ఆత్రంగా వెళ్లాను జోడుచప్పుడయినా సరే శకుంతల కదలలేదు

"శకుంతలా!" అన్నాను లోపల ఎంతో భయంగావుంది

శకుంతల పలకలేదు

తలకిదగ్గరగా వెళ్లాను నిజంగా తలనొప్పి అని నమ్మకముంటే తలపట్టుకుని ఎత్తేవాణ్ణి కాని ఇప్పుడు అసలు ముట్టుకోలేక పోయాను

"నే నొచ్చాను పలకవా?"

ఇంకా ఏంపలకలేదు

"నా మీద కోపమా?"

"లేదు"

"తలనొప్పి నిజమేనా?"

"ఊఁ"

"ఇగుగో - నా వేపు చూసిచెప్పు, తలనొప్పినిజంగా నిజమే?"

"నన్ను పరామర్శించకండి మీరవతలికి నడవండి!"

"నేను చేసిందేమన్నా తప్పా?"

" "

"తప్పే కావచ్చు కాని నే నేం చేసేది?"

"ముందు మీరవతలికి నడవండి"

"పోనీ, ఒకటరెండు ప్రశ్నలకి జవాబు చెప్పు నిన్ను నేను పెళ్లిచేసుకుంటాను గదా నేను చేసింది తప్పెలా అయింది? నీకు అది ఖచ్చితంగా తప్పే అని తోస్తోందా?"

" "

"ఇలాంటిదాని వనుకోలేదు ఎంతో ప్రేమ చూపెడుతూంటే నిజమే అనుకున్నాను—పోన్లే నేనుచేసింది నిజంగా తప్పేఅని నీకనిపిస్తే క్షమాపణ వేడుకుంటున్నాను దీని కింత బాధపడవలిసిన అవసరం లేదు ముఖ్యంగా మనం పెళ్లి చేసుకుంటాం గనక!" అన్నాను జోరుగా.

శకుంతల ఏమీ అనలేదు

"ఇదుగో - శకుంతలా నేను వెళ్తున్నాను ఇంక మీ ఇంటికి రావడం మానుకుంటున్నాను అబద్ధం ప్రేమ చూపించే వాళ్లదగ్గిరికి రావడం అవసరంకాదనిపిస్తోంది—కాని ఎప్పుడయినాసరే, నేను చేసింది తప్పుకాదనీ, ప్రమాదం అంతకన్నా కాదనీ నీకు తెలీకపోదు ఏనాడైనా అలా తెలిస్తే నాకు కాకిచేత కబురంపు - నాకు నీ మీద ఏమీ కోపంలేదు - మరి ఇదుగో, వెళ్తున్నాను"

ఇవతలికొచ్చేశాను తిన్నగా వంటింటి దగ్గిరకెళ్లి "వెళ్తానత్తా, వాళ్లు మళ్లా ఎంతసేపటికొస్తారోను!" అన్నాను.

"వెళ్తున్నావా? వెళ్లు నాయనా, మంచిది మీ వాళ్లెవరూ భోజనానికీ వొచ్చేరుగాదు ఫలహారానికీ వొచ్చేరుగాదు మీరు తప్పించుకున్నా మాకు తప్పదు గద!—ఇదుగో ఈ పొట్లాం పట్టుకెళ్లు మీ చెల్లెళ్లకీ తమ్ముడికీ ఇయ్యి" అంటూ అలమార్లోవున్న పొట్లాంతీసి ఇచ్చింది

* * *

రావడం మానుకుంటున్నాను అనిచెప్పేశానే, అది సాధ్యమా? ఇన్నేళ్ల పరిచయం, ఇంత తీవ్రమైన ప్రేమ - ఇవన్నీ ఒక్క అతిచిన్న పనితో సరా? దీనికని నన్ను శకుంతల జన్మాంతంవరకూ అసహ్యించుకుంటుందా? ఇంత గుడ్డినీతి అయితే ఎలాగ? వివాహం కానిదే నేను శకుంతలను ముట్టుకోకూడదు కాని నా విషయంలో ఎంత ఓర్పువహించినా అది అసాధ్యమై ఊరుకున్నగే! దీనికెంత అపరాధం నేను చెల్లించుకోవాలా?

ఒకవేళ శకుంతల దీన్ని పురస్కరించుకొని ఇకముందు నన్ను ప్రేమించడం మానివేస్తుందేమో! స్త్రీలు పురుషులకన్న వేగం ఆవిధంగా మార్చుకోగలరంటారు అదే శకుంతల అవలంబిస్తే ఇంక నేనేం కాను? నాతో పెళ్లికి ఒప్పుకోదు నా అంత దుర్మార్గుడికంటే ఏ నూతనుడినో చేసుకుంటుంది ఈ తెలివితక్కువ నిర్ణయం ఎంతపని చేయబోతుంది!

ఒకవేళ శకుంతల నామీద చూపిస్తూన్నది నిజమైన ప్రేమకాదేమో! నాతో మామూలు బావగారితో ప్రవర్తించినట్టే ప్రవర్తించిందేమో! - అలా అయితే నన్ను ఏమండీ అని పిలవడంకూడా తమాషాకేనా? కేవలం వాళ్లనాన్న సలహామీద జరిగిన పనేనా?

ఇప్పుడు నే నేమనుకోవాలి? ఏం చెయ్యాలి? శకుంతలకు-

జరిగిన సంగతి నిన్ను చాలా బాధించిందని నేను తెలుసుకున్నాను కాని అంత విచారించవలసిన కారణం నాకు కనిపించడంలేదు నువ్వింత విచారిస్తావని ఎరగకచేశాను నిన్ను నేను పట్టుకోగానే నువ్వు ఛీ అన్నట్టుచూశావు కాని వివాహం కానిదే మనం ఒకరొకరు ముట్టుకోకూడదన్న నీతిప్రకారం అలా చూశావేమోఅనుకుని నేను సాగిపోయాను దీనికోసం సరదాలను మానివేయడమూ, కల్పితమైన తలనొప్పి ఒకటిప్రకటించడమూ నాకేమీ నచ్చలేదు

నువ్వునన్ను ద్వేషిస్తావనిగాని అసహ్యించుకుంటావనిగాని నే నెన్నడూ అనుకోలేదు నువ్వు వ్యక్తిగతంగా నాతో చాలా ఇష్టంగానే ప్రవర్తించావు పోనీ తెలియనితనంవల్లనో అమాయకత్వంవల్లనో అలా ప్రవర్తించావనుకోడానికి వీల్లేదు నీవూ వ్యక్తివి చదువుకున్నదానివి పైగా నేనే నీ భర్తననీ, మనవివాహం ఇంచుమించునిశ్చయమైందనీ, ఎంతో అడ్డుఅనుకుంటున్న మా అమ్మకూడా అంగీకరించిందనీ నీకు తెలుసు అలాంటప్పుడు రోజూ నువ్వు చూపించే యిష్టమూ, అనుభవించే ననుసిగ్గూ, చేసే మధురహాసాలూ అనిష్టపు పిల్లలని నేనెలా అనుకోను?

నేను చేసింది ఏదో పెద్ద దుర్మార్గమని నువ్వనుకుంటున్నావు కానీ-ఈ దుర్మార్గానిక ఎంతో ఆలోచించే నేను నడుంకట్టాను నీవు వ్యక్తివనడం, నాలో ఈఆశ పుట్టడం-ఒక్కసారి జరిగాయి అంటే సుమారు నాలుగుసంవత్సరాల కిందట దీనికి నాందీ ప్రస్తావనలు జరిగాయి ఈ నాలుగేళ్లలోనూ ఎన్నెన్ని ఆశలు పెట్టుకున్నానో, ఎంతెంత పెద్ద గాలిమేడలు కట్టానో నీకు తెలిస్తే ఇది దుర్మార్గమనే నువ్వనుకోవు ఎన్నోరకాల సౌందర్యాన్నీ ఎంతో ఎక్కువయిన సౌకుమార్యాన్నీ నీలో చాలసార్లు చూచాను నీలోకూడా ఈకోర్కె ఉంటుందనుకునే నామనస్సు ఎప్పటికప్పుడే తొందరపడగా ఆపాను కాని నేను మా మామయ్యగారింటినించి తిరిగొచ్చిననించీ నువ్వు కోర్కెను ఆపలేనంత సుందరంగా కనపడ్డావు రోజుకు రోజూ రతీదేవిలా, వనలక్ష్మిలా కనపడసాగావు చివరికి నిన్న, చుట్టూ వున్న మధురతమ వాతావరణం నన్ను ఆకాశానికెత్తగా ఈ "దుర్మార్గానికి" సమకట్టాను

(36-వ పేజీ చూడండి)

**కుష్టు ★ బొల్లి**

వగైరా మేహముచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) 'భాస్కరాశ్రమము' గోపాల పురం, తూ గోదావరి

# కుండపెంకులు

(14 వ పేజీ తరువాయి)

నన్ను ఎంతో ఎక్కువగా అర్థం చేసుకున్న నువ్వు ఇదంతా ఒకసారి పర్యవేక్షిస్తే నాలోని అల్లరి తెలుస్తుంది

నాకు దుర్మార్గం చేయాలని ఎన్నడూ లేదు కేవలం నీకు తృప్తికలిగే మార్గంలోనే నేనూ కొంత సంతోషాన్ననుభవిద్దామని ఉంది నిన్ను నేనెన్నడూ పాడుచెయ్యడానికి సంకల్పించుకోలేను తప్పకుండా నిన్ను నేను పెళ్లి చేసుకోగలను ఈ సామీప్యం నువ్వు గుర్తించగలిగితే నిన్నటి శారీర సామీప్యం ఆమడలకొద్దీ దూరమని నీకు అర్థమౌతుంది నీవు దీన్ని అర్థంచేసుకోగలవని నాకు నమ్మకం కూడాను ఇంతకంటె పెద్దపెద్దవే నువ్వు అర్థంచేసుకోగలిగావు

ఇంతకూ నేను చేసింది ఏమిటి? చాలా చిన్ని పొరపాటు దీనికి ఇంత శిక్ష తగదు- నేను మీయింటికి రావడం మానుకుంటున్నానంటున్నప్పుడు నువ్వు ఊరుకోవడం ఏమీ బాగులేదు

ఇంకొక సంగతి, నీవు తెగించగలిగిన దానివి సంఘటనను పెద్దదిగా చూసుకుని ఏ ఆత్మహత్యకో నిర్ణయించుకుంటావని నా అనుమానం కాని నువ్వే అలాచేస్తే నేను నీవెంట రావలసి ఉంటుంది లేకపోతే నేను మరొకర్ని పెళ్లి చేసుకోవలసి వస్తుంది అది అసంభవం నేను ఈ ప్రపంచంలో ఇంకొకరికి చాలను ఇంకొకరు నాకూ చాలరు ఒక్క నువ్వూ నేనూ మాత్రమే ఒకగూట పడవలసినవాళ్లం దయచేసి నూరేళ్ల పంట పాడుచేయవద్దు నేను చేసింది తప్పే అయితే చాలా చిన్నతప్పు అయినా క్షమించు నన్ను అర్థంచేసుకున్న వెంటనే కాకిచేత కబురంపు ఉంటాను

నీ గోపాలం

ఉత్తరం రాసిన వెంటనే మరొకసారి పర్యవేక్షించి వెంటనే సైకిలు మీద వెళ్లాను వాళ్లింటకొచ్చినవాళ్లందరూ వెళ్లారు ఇది మరీ ఏడవడానికి సమయమైందే అనుకున్నాను ఏమీ మాట్లాడకుండానే ఉత్తరం ఇచ్చాను తనూ మాట్లాడకుండానే తీసుకుంది తీసుకుంటూ ఒకసారి నావంక చూసింది అదెలాంటిదో నేను చూడలేదు

* * *

మూడురోజులు గడిచాయి ఆ నాడు అమ్మ స్వయంగా "వంకటేశ్వర్లుగారింట కళ్యాణం వొస్తావురా?" అంది నేను రానని చెప్పాను మరేమీ అనకండా తనే వెళ్లింది

ఒక గంటలో తిరిగొచ్చి "ఒరే అబ్బాయీ! ఇంకన్నీ అదృష్టపు రోజులే వొస్తాయి చూసుకోరా!" అంది

"ఏమిటే?" అన్నాను

"అనుకోకుండా అయ్యేవి అనకుంటే అవవు చూశావుగా మరి! ఐదేళ్లబట్టి గింజుకుంటున్నాం మా పెద్దదానికి పెళ్లి కాలేదని! ఇవాళ అయిపోయింది!"

"అంటే? ఏదన్నా సంబంధం స్థిరపడ్డదా? అయితే యింకా వాళ్లొచ్చి దీన్ని చూడాలేదు ఏమీ లేదుగదా అప్పుడే యీలా అంటావేం?"

"మూఢం ఎందుకు? ఎరగరవా? మన ఘోషణానికేనురా!"

"ఆఁహాఁ!" అన్నాను సంతోషం ఎక్కువగా ఆక్రమించగా

"వాడూ నేనూ రాత్రీపగలూ గింజుకున్నాం ఐదేళ్లు! అలాంటిది గంటే ఒక్క గంటలో ఐపోయింది!-ఏమీ లేదు మాతమ్ముడు మనం ఇక్కడికొచ్చే ముందు చెప్పాడ్రా, పోనీ మీ వంకటేశ్వర్లుగారి అబ్బాయి పెళ్లాం పోయిందిగదా, ఆ పిల్లాడికి అడగకూడదా అని! అంటే నాకూ ఏదో బావుందనిపించి వొచ్చేశాం, మరి ఇన్నాళ్లూ వీలయింది కాదు - ఆయన ఊళ్ళో వుండకా నేను ఇంట్లో వుండకాను!-ఇప్పుడు వెళ్లి ఆయనతో సంగతంతా చెప్పి కాళ్ళావేళ్ళా పడ్డాను ఆయనా చూశాడుగా, మనం పడ్డ కష్టాలన్నీ! ఇంతలా చెప్పాలా అమ్మా నామీద పడేయండి భారం - మావాడికెలాగూ ఈ కార్తీకంలోనే చేసేద్దామనుకుంటున్నాం గనక లక్ష్మినే చేసేస్తాం- మీరూ పాపం ఎంతకని కష్టపడతారు- అన్నారు ఇంత వేగిరం ఒప్పుకుంటాడనుకోలేదుకే-"

"ఇందుకా-ఆయన ఊళ్ళో వున్నారా అని రోజూ అడిగేదానివి! హరి తస్సాదియ్యా!"

"అందుకే నాయినా,-ఇంకా ఏ నాలుగు వేలో కట్నం పోస్తేగాని ఒప్పుకోడనుకున్నాన్రా! కట్నం మీకెంతగావాలంటే అంత తీసుకోండి, కాస్త సా సంగతీ ఆలోచించి-అన్నాను ముక్కుమీద వేలేసుకుని అంతమాటనకండి, నేను పుచ్చుకోను అన్నాడు!"

"ఏమిటి, కట్నం అసలక్ఖర్లేదన్నాడూ?"

"ఆఁ అంచేత - ఒరే బాబూ! నువ్వు గభాల్న మామయ్యదగ్గిరకెళ్లి వెంటనే వాణ్ణి పిల్చుకురా! మరసలు టైము లేదు ఇవాళ చతుర్దశా, ఇంక పున్నానికి పదిహేనురోజు లుంది నేను మధ్యాన్నం వెళ్లి బేంకులో డబ్బు తెచ్చి ఎత్తాలు మొదలెడతాను - అన్నట్టు అత్తని కూడా తీసుకురావాలి ఇప్పుడు బస్సుందా?"

"ఇంత తొందరేమిటమ్మా?"

"తొందరేన్రా! పదిహేను రోజులే వుంది ఎలాగా బహుళ విదియనాడో తదియనాడో పెడతరు ముహూర్తం ఇప్పుడొచ్చి జాతకాలూ అవీ చూస్తామన్నారాయన నువ్వు మరి బయల్దేరాలి"

"అయితేసరే ఒంటిగంటకి బస్సుంది అన్నంతిని వెళ్తాను"

"అలాగేకానీ - పోనీ ఇప్పుడు దీని జాతకం తీసికెళ్లి వంకటేశ్వర్లుగారికిచ్చిరా సాయంకాలం లోపుగా నువ్వు మామయ్య దగ్గిర కెళ్లి రేపటికల్లా వాళ్లని తీసుకొస్తే, రేపు సాయింత్రంలోగా ముహూర్తం నిర్ణయమైపోతుంది"

అమ్మ గాభరా చూస్తే నాకు నవ్వొచ్చింది

* * *

"అరె! మా యింటికొచ్చేశావే! మీ శపథం ఏమైనట్టూ?" అంది శకుంతల

"మీ నాన్న ఉన్నారా యింట్లో?"

"లేరు బజారుకెళ్లేరు"

"మీ అన్నయ్యో?"

"వాడూను!"

"చచ్చానే! - అయితే వొచ్చాక యీ కాయితం ఆయన కిచ్చి!"

"ఏమిటిదీ? ఓహో, లక్ష్మిజాతకమా?"

"ఎందుకో తెలుసా?"

"తెలుసు" అని నవ్వింది శకుంతల

"ఇంతకన్న మధురమైన సంగతి ఎరుగుదువా? ఇంత మధురంగా ఉండబట్టే శపథం గిపథం జాంతానై అంటూ వొచ్చాను - దీనివల్ల మన సామీప్యం ఇంకా ఎక్కువైపోయిందిగదా! మనస్సులు మరీ బీరకాయ పీచయి అల్లుకుపోయినాయి గదా!"

"ఇంక చాలూరుకోండి"

"వెళ్తాను ఫోంచేసి ఒంటిగంటకి బస్సుకి వెళ్లాలి రేపు మధ్యాన్నానికి మళ్లా వొస్తాను"

"అదేమిటి? అమ్మ క్కసపడివెళ్లండి!"

"పరవాలేదులే"

"అదికాదిలారండి!"

వెళ్లాను

"తప్పట్టుకుంటుంది సుమండీ! ఓసారి వెళ్లిరండి మంచినీళ్లడిగి తాగిపొండి"

తిన్నగా వెళ్లి అత్తను మంచినీళ్లే అడిగి, తాగి, "శకుంతల చేతికి లక్ష్మి జాతకం ఇచ్చాను మామయ్యొస్తే చెప్పండి నేను మళ్లా రేపు మధ్యాన్నంవరకూ కనపడను "

"అదేం ?"

"ఊళ్లో వుండను మామయ్యగారిదగ్గిరి కెళ్లి ఆయన్ని తీసుకురావాలి అటుపైని పెళ్లిఎత్తాలకి మరోమనిషి కావాలిగా, మా అత్తని తీసుకొస్తాను "

"మంచిది వెళ్లునాయనా "

వెళ్తూ శకుంతలతో "గుడీవనింగ్ మేడమ్!" అన్నాను సంతోషం అతిగా అలముకుంది నన్ను

శకుంతల నవ్వింది

* * *

పదిహేనురోజులవరకూ, అసలు తీరుబాటన్నది లేకపోయింది ఇక్కడికీ, అక్కడికీ, బజారుకనీ, ప్రింటింగ్ ప్రెస్సుకనీ, తెగతిరగడం అయ్యేది రోజుకూ ఏదో ఒక వేళను వెంకటేశ్వర్లు మామయ్య ఇంటికి వెళ్లడం కష్టమయ్యేది ఉద్దేశమున్నా, పైకి లున్నా, పని తొందరా నన్ను నమిలి మింగాయి ఈ పనికి ఇంత సరుకు చాలదా అని అంచనా వెయ్యడమూ, తప్పయిపోగా మళ్లా సమయంగాని సమయమప్పుడు బజారుకి పంపడమూ మా అమ్మకూ అత్తకూ పరిపాటయింది విసుక్కున్నా తప్పుతుందా అనుకుంటూ ఎలాగో చేసేవాణ్ణి నాలో ఇంత ఓపికఉందని నాకూ తెలీదు, మా అమ్మ ఆశ్చర్యపడ్డది

చివరికి అన్నీ సక్రమంగానే అయినయి పెళ్లి చాలా వైభవంగా జరపాలని మా అమ్మ ఉద్దేశం ఎందుకంటే ఎలాగా కట్నమంటూ రెండువేలు మనం వేరె వుంచాంగదా, అవి కర్చుపెట్టేద్దాం, కొస్త పేరన్నా ఉండిపోతుంది - అంది నాకూ యిది బాగానే తోచింది వెంకటేశ్వర్లు మామయ్య స్వయంగా మా వ్యవహారాలు పైన వేసుకుని పెళ్లి తన యింటో జరిగేట్టూ, ఆ వీధిలోనే ఇంకో యిల్లు విడిది అయ్యేట్టూ చూశాడు

డాబామీద ఒక మిలిటరీ కేన్వాసుతో పందిర వేశారు అది పెద్ద షెడ్డయి, ఇంటి వైశాల్యాన్ని ఇంకా ఎక్కువ చేసింది డాబా మధ్య నున్న వాకిలికి తాటాకుల పందిర వేసి కింద మంటపం కట్టారు చుట్టూవున్న గదుల్లో సామాను చిన్నా చితకా ఓ గదిలో వేసి ఇల్లంతా ఖాళీచేసి ఇచ్చారు అంతా సొంతకూతురు పెళ్లిలా శ్రద్ధ తీసుకొన్నాడు వెంకటేశ్వర్లు మామయ్య

అనుకున్నకంటే ఎక్కువ వైభవంగా జరిపించాం అందరూ చాటునా ఎదురుగా కూడా పొగుడుకున్నారు స్వయంగా నేను విన్నవిషయాలవి అంతకంటె అధికంగా చెప్పనక్కరలేదు

పెళ్లిలో శకుంతలకీ నాకూ ఉన్నకథ పైకి విజృంభించి ప్రాముఖ్యత పొందలేదు కాని దానికి లోపల్లోపల ఎంతో విలువ పెరిగి ఇదర్లోనూ సంతోషాలు ఎక్కువైనవని చెప్పగలను పైకిఎలానూఉన్నవి, నవ్వులు - తృప్తివల్ల పుట్టినవి!

ఒకసారి విడిదిమేడమీద ఎవరైనా భోజనానికి పిలవవలసినవాళ్లుండిపోయారేమో అని వెళ్తున్నాను నేను మేడఎక్కుతూంటే శకుంతల దిగుతోంది ఛటుక్కున నన్ను చూసి ముడుకుపోయి కుడిచేతిలో వున్న పట్టుపంచ గుండెకి హత్తుకొని నవ్వుతూ- "అబ్బా! ఇప్పుడేంవొద్దు " అంది

నేను నాకులేని ఉద్దేశానికి ఆశ్చర్యపడి ఛటుక్కున తేచ్చుకుని, నవ్వి, "అబ్బా, యిత్పుడే!" అన్నాను

దొంగతనంగా మేడఎక్కిపోయి అక్కడున్న ఆడపిల్లల్లో కలిసిపోయింది నేనూ వెనకనేవెళ్లి "మీరందరూ ఇక్కడున్నారేమమ్మా? భోజనాలు పెడుతున్నారు, పదండి ఊం- పదండమ్మా!" అన్నాను

ఆనాడు కేవలం తృప్తి సుఖమూ ఆశపడి ఒకపనిచేసి తృప్తిసుఖమూ రెంటలోదేన్నీ పొందలేక పోయాను అది ఒక పెద్దగాథకు కారణమై పోయింది ఎంతో బాధపడ్డాం

కాని ఈనాడు, ఏమీ ఆశపడకండా, ఏమీ ప్రయత్నించకండా, తృప్తిని పొందాను శృంగారం గూరంగావుంటే నే ఆనంద మిస్తుందా?

* * *

యీనాళ్లలో ఒకనాడు వెంకటేశ్వర్లు మామయ్య, అత్త, అమ్మ, సరస్వతీ ఆఖరు పంక్తిలో భోజనంచేస్తున్నారు ఉత్సాహం ఇంకాపోలేదు రాత్రి పదదగ్గిరవుతున్నా నేనూ, శకుంతల, వాళ్లపిన్ని కూతుళ్లు, ఆచుట్టుపట్లనే ఉన్నాం నేను గుమ్మం దగ్గిర కూచున్నాను శకుంతల, వాళ్లపిన్ని కూతురు ఆఖరుది, ఆలోపుని కూచున్నారు.


టెలిగ్రాం అడ్రసు
Crossword

# రు. 42,000

రిజిష్టర్డు
నెం 4672

## అన్ని సరియైన 30 బహుమతులకు పంచిపెట్టబడును

### అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి -

| | | |
|---|---|---|
| అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు | 1400 లు |
| మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు | 200 లు |
| మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు | 30 లు |
| ఏ ఒక వరసైనా సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు | 15 లు |

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ఇచ్చట చూపిన చదరంలో 4 నుండి 19 వరకు అంకెలు వాడినిలువుగాగాని, అడ్డముగగాని, అయిమూలలుగగాని ఎటు కూడినను మొత్తం 46 వచ్చునట్లు చేయవలెను ఒకసంఖ్య ఒకసారే వాడవలెను

**ఆఖరు పోస్టింగు తేది 14-8-51 ఫలితము 25-8-51**

ప్రవేశరుసుము ఒక ఎంట్రీ రు 1/-;
4 ఎంట్రీలు రు 3/-లు 8 ఎంట్రీలు రు 5/-లు

మొత్తం 50 కు
గతపోటి ఫలితం

| | | | |
|---|---|---|---|
| 9 | 14 | 7 | 20 |
| 15 | 12 | 17 | 6 |
| 18 | 5 | 16 | 11 |
| 8 | 19 | 10 | 13 |

రూల్సు: పై రేటువంతున రుసుముతో సాదాకాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును రుసుము మణి ఆర్డరుద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను ఎంట్రీలు రిజిష్టరు కవరులో పంపితే మంచిది. ఢిల్లీలో ఒక సుప్రసిద్ధ బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషనుకు సమానంగావున్న సొల్యూషనే సరియైనదిగా యెంచబడును సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి పై బహుమతి మొత్తము మాకు చేరిన అంతా సరైన సొల్యూషనుల సంఖ్యను బట్టి మారును ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి బిళ్ళ అంటించిన కవరు పంపవలెను ఆర్గనైజరు తీర్పు ఖాయముగాను న్యాయబద్ధమైనదిగాను వుండును మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి

**Redfort Trading Co, (43) Regd Post Box 1337, Katra Neel, DELHI**

కొంతసేపు ఏదో గడిచాక శకుంతలపక్కనే కూచున్న ఆపిల్ల "పెదనానా! మరి శకుంతలక్క పెళ్ళెప్పుడూ?" అంది

"అవును గోపాలంకూడా ఊరికే తొందరపడిపోతున్నాడు!" అంది సరస్వతి

"గోపాలం తొందరపడితేమాత్ర మేం లాభం?" అన్నాడు మామయ్య

"ఏం, ఇంత వేగం ముహూర్తాలు కుదరవనా?" అంది సరస్వతి

"ముహూర్తాలు కుదరకేంజేస్తాయిలే! కావలిస్తే రేపొద్దున్నకి తయారుచేయించేస్తాను పెట్టుముహూర్తం ఒకటి!"

"మరి?"

అత్త అంగుకుంది "అలా అన్నా మరి శకుంతలని గోపాలానికివ్వడాని కొల్లగాదు!"

"ఏం?" అంది సరస్వతి

"ఎలా వీలౌతుంది? ఒకయింట్లోనే రెండు సమ్మంధాలు చెయ్యకూడదే!"

"కుండెపగలడమంటారు అదేనా?" అంది సీతమ్మ

"అదేనమ్మా"

"అయితే, గోపాలానికి శకుంతలని చెయ్యకూడదూ?" అంది సరస్వతి బెంగతో అన్నట్టు

"అబ్బే, వీల్లేదే!" అన్నాడు మామయ్య

"అదేమిటినాన్నా, చిన్నప్పట్నించీ అనుకుంటున్నదిగదా!"

"అనుకుంటే ఏంపోయింది? మరొకడు దానికొస్తాడు, మరొకత్తె వాడికొస్తుంది!"

"అలా బాగులేదండీ మామగారూ, అలాంటప్పుడు వాళ్లని దగ్గిరిగా తిరగనియ్యడమేనా మానుకుని ఉండవలిసింది" అన్నాడు సరస్వతిభర్త ఆంగ్లంలో

"నాకు సంగతులు తెలుసు వాళ్లలాంటివాళ్లు కారు" అన్నాడు మామయ్య ఆంగ్లంలో

"మీరు చూశారా?"

"చూడకపోయినా నేనెరుగుదును అది తప్పుకాదు"

"పోనీ వాళ్లు పవిత్రులే అనుకుందాం వాళ్లకిమాత్రం హృదయాలనేవి ఉండవూ?"

"ఉంటే ఉంటాయి కాని ఆచారాన్ని దాటివెళ్లలేం"

మమ్మల్నెవరూ చూడలేదు — మర్యాద దక్కించి ఇంగ్లీషులో మాట్లాడారు గాని లేకపోతే — అనుకున్నాను మొదట తరవాత నేను నిలువునా క్రుంగిపోతున్నానా అనిపించింది శకుంతల తలవంచుకుంది

* * * *

"ఇంత జరిగాక కూడా నువ్వు ఇండిఫరెంట్‌గా ఉండడం నాకు బాగాలేదు" అన్నాను

"ఏంచెయ్యమంటారు లేకపోతే?" అంది శకుంతల

"ఏదోఒకటి చెయ్యాలి మనిద్దరం ఒకచోట ఉండకపోతే కష్టమని నీకు తెలీదా?"

"తెలుసు నాకూ కష్టమే"

"అయితే మరి!"

"మనం ఏమీ చెయ్యలేం"

"నువ్వు తలవొంచుకుని ఏమీ చెయ్యలేమనేస్తే యెలాగ?"

"అయితే వినండి నిన్న రాత్రల్లా బెంగెట్టుకున్నాను పొద్దున్నకి జ్వరం వచ్చింది అమ్మ నాన్నగారూ మాట్లాడుకున్నారు అమ్మ నా గురించి ఏమిటో చెప్తోంది నాన్నగారు వీల్లేదంటున్నారు అమ్మకూడా చచ్చీ చిక్కొచ్చిందని ఒప్పకుంది"

"నేనూ మీ నాన్నని అడిగాను వీల్లేదన్నాడు"

"ఊరుకుందురూ! మన ఖర్మని కెవడేంచేస్తాడు?"

"అదికాదు శకుంతలా, మనం ఇద్దరం ఓచోట ఉండడానికి ప్రయత్నించు ఇద్దరం కలిసి ప్రయత్నిస్తే నెగ్గిపోతాం"

"ఏం జెయ్యమంటారు?"

"చెప్తాను మరి నన్ను తిట్టకు — నీ సొంతానికున్న నగల్తోమాత్రం నాతో వొచ్చెయ్ ఎక్కడన్నా నేను ఉద్యోగం చూసుకునేవరకూ పనికొస్తాయి తరవాత నా ఉద్యోగమే మనల్ని పోషిస్తుంది"

"అమ్మ చచ్చిపోతుంది"

"చస్తే చావనీ తనకిగాకపోతే ఏదోనట నూరేళ్లు బతకవలసినవాళ్లం మన జీవితాల్ని నాశనంచేయ సంకల్పించారే, వాళ్లు చస్తేనేం? మనం ఓచోట ఉండచ్చు కొంతేనా తెగింపు ఉంటేగాని ఇలాంటివి పనిచెయ్యవు"

"ఏమిటివిమీ మాటలు? నాకర్థంకాలేదు"

"అవును అర్థంకావు ఆడవాళ్ళకే ఎక్కువ సాహసం ఉందనుకున్నాను కాని తప్పయిపోయింది ఇలా నువ్వు వెనక్కి లాగకపోతే ఈ పాటికి రైలుస్టేషనులో ఉండేవాళ్ళం"

"నేను అలా రాలేనండీ"

"లేకపోతే మరోమార్గం ఉంది చచ్చిపోవడం!"

"అది చేద్దామా?" అంది శకుంతల తెగింపుగానే

"—శకుంతలా! నువ్వెంత పిచ్చిదానివయి పోతున్నావ్! చక్కగా నూరేళ్లూ బతకమని దేముడు నీకు ఆయుష్షిస్తే, చచ్చిపోతానంటావేం? ఇక్కడా వుంది, నీ తెగింపు?"

"మరేం చేస్తాం మాకు తెగింపులేదు. మీ కే వుంది?"

"చాల్లే సీరియస్‌గా చెప్పు ఇద్దరమూ చచ్చిపోతే మీ అమ్మా మా అమ్మా బెంగెట్టుకు చస్తారా, లేక యిద్దరమూ లేచిపోతే చస్తారా?"

"                    "

"మాట్లాడవేం? ఎలాగూ వాళ్లు చావరు నీలాంటి నాలాంటి యువజనుల్ని ఎంతో మందిని శారీరకంగానూ మానసికంగానూ చంపిగాని ఈ ముసిలాళ్లు చావరు — కాదంటే కాసేపు ఏడ్చి ఊరుకుంటారు ఇంక లేచిపోతేనా — మనల్నే తిడతారు ఓ నాలుగురోజులపాటు ఆనక వాళ్లే ఊరుకుంటారు"

"—కుక్కల్లా పారిపోయారు అని ఆడిపోసుకుంటారు తరతరాలాను"

"భయం లేదులే బానిసల్లా వాళ్లు నిర్ణయించిన జీవితాలనే ఉమ్మల్లో తలదూర్చి ఉండిపోయే కన్న కుక్కల్లాగో గుర్రాల్లాగో పారిపోతే బెటరూ"

"కాదు"

"శకుంతలా! నువ్వు మొండివాదం వేస్తూ కూచుంటే నాకు కోపం రాదు, చిరాకూ వెయ్యదు, నువ్వా మూర్ఖురాలివై పోయినావే అని ఏడుపొస్తుంది నువ్వు ఈ మూర్ఖత్వంలోనే ఇంకా ఉండిపోయినట్టయితే ఇద్దరమూ జీవితాల్ని దుర్భరంగా గడపవలసి వస్తుందరా! నామాట విను పోదాంపద నువ్వు నన్ను అనుమానిస్తున్నావా అనిపిస్తోంది కూడాను"

"ఏమని?"

"నేను నిన్ను తీసుకుపోయి మళ్లా ఒక్కణ్ణే ఒస్తానని కాని అలాంటిదేం చెయ్యను నువ్వు నా బెస్టుఫ్రెండువని ఎప్పుడో చెప్పాను పద నామాట విను"

"ఊరుకోండీ"

"ఊరుకోడం కాదమ్మా నేను చాప్రాక్టికల్‌గా చెప్తున్నాను నిన్ను బతిమాలుకుంటున్నాను నువ్వు లేకపోతే బతకలేను బలవంతంగా, నిన్ను మభ్యపెట్టి, మోసంచేసి తీసుకుపోలేక గాదు కాని నాకూ హృదయమంటూ వుంది నువ్వొస్తే రంతోషిస్తాను రాకపోతే చావలేను కాని కుళ్ళిపోతాను"

"                    "

"రావుగదూ!"

"                    "

* *

జీవిస్తున్నాం అందరితోనూ కలిసే ★

(అయిపోయింది)